జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 05 సెప్టెంబర్ 2025 పేజీలు : 14




2 లో..



తుంగపహాడ్ వద్ద యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

# నిమజ్జనానికి పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి



## - కలెక్టర్ ఇలా త్రిపాఠి

హాలియా,సెప్టెంబర్4(ప్రజా జ్యోతి) : వినాయక నిమజ్జనానికి పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేయాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు జారీ చేశారు.గురువారం హాలియా మున్సిపాలిటీ పరిధిలోని 14వ మైలు ( అలీనగర్) వద్ద ఎస్పి శరత్ చంద్ర పవార్ తో కలిసి ఏర్పాట్లును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.

అనంతరం ఆమె మాట్లాడుతూ అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వహించి వినాయక నిమజ్జనం ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి భద్రత ఏర్పాట్లు చేయాలని ట్రాఫిక్ నియంత్రణపై పోలీసు రెవెన్యూ మున్సిపల్ శాఖ అధికారులకు తగు సూచనలు చేశారు.నిమజ్జన ప్రాంతంలో భారీ కేడ్స్ లైటింగ్ గజ ఈత గాళ్లను మంచినీరు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.నిమజ్జనానికి వచ్చే వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, డి.ఎస్.పి రాజశేఖర్ రాజు మున్సిపల్ కమిషనర్ యం,రామ దుర్గా రెడ్డి,హాలియా సీఐ దేవి రెడ్డి.సతీష్ రెడ్డి,ఎస్ ఐ. సాయి ప్రశాంత్,ఎండిఓ సుజాత, తదితరులు పాల్గొన్నారు



పారిశుద్ధ్య పరిరక్షకులు....మీ

# ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టండి...!

**- హెల్త్ క్యాంపులో కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**మున్సిపల్ కార్మికులకు రక్షణ కిట్లు అందజేత**

మిర్యాలగూడ, సెప్టెంబర్ 04,( ప్రజాజ్యోతి ) : అంటువ్యాధులు ప్రబలకుండా కాపాడే పారిశుద్ధ్య పరిరక్షకులు మీరు... మీ ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ వహించాలన్నారు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. గురువారం పట్టణంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందికి పారిశుద్ధ్య కార్మికులకు ఏర్పాటుచేసిన హెల్త్ క్యాంపులో స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బి ఎల్ ఆర్ ), ఎమ్మెల్సీ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ల తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ...మిగతా 2లో

## పర్యావరణ పరిరక్షణకు...ప్రతి ఒక్కరు చెట్లను పెంచాలి

**-జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

మిర్యాలగూడ, సెప్టెంబర్ 04,( ప్రజాజ్యోతి ): పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటాలన్నారు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి. గురువారం మిర్యాలగూడ మండలంలోని అవంతిపురంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి రమేష్ లతో కలిసి మొక్కలు నాటారు. కాలుష్యాన్ని నివారించేందుకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్నారు.



# యూరియాను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ హెచ్చరిక.





వార్త 2లో

12 లో..



## భూ భారతి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

:జిల్లా కలెక్టర్ హనుమంతరావు

# యూరియాను పక్కదారి పట్టిస్తే కఠిన చర్యలు తప్పవు

## ఎం ఆర్ పి ధరలకంటే అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్న శ్రీ కనకదుర్గ ఫర్టిలైజర్, సీడ్స్ యజమాని పై కేసు నమోదు

ప్రభుత్వం నిర్దేశించిన ధరలకు కాకుండా అధిక ధరలకు యూరియాను విక్రయించినా, పక్కదారి పట్టించినా, ఎలాంటి అక్రమాలకు పాల్పడినా కఠిన చర్యలు తప్పవు

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ హెచ్చరిక.

**నల్గొండ సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్న నల్గొండ జిల్లా, నల్గొండ మండలం, దోమలపల్లి శ్రీ కనకదుర్గ ఫర్టిలైజర్స్ పెస్టిసైడ్స్ %ఽ% సీడ్స్ దుకాణ యజమాని పగిడిమర్రి విగ్నేష్, సహాయకులు మొగుదాల శివ, శీలం లింగమూర్తిలపై కేసు నమోదు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ లు ఒక ప్రకటనలో తెలిపారు. నల్గొండ మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ రోజువారీ తనిఖీలలో భాగంగా బుధవారం తన సిబ్బందితో మండల పరిధిలోని ఎరువుల దుకాణాలను తనిఖీ చేసిన సందర్భంగా, నల్గొండ మండలం, దోమలపల్లి గ్రామంలో ఉన్న శ్రీ కనకదుర్గ ఫర్టిలైజర్స్, ఫస్టిసైడ్స్ %ఽ% సీడ్స్ దుకాణాన్ని తనిఖీ చేయడం జరిగిందని, ఆ సమయంలో ప్రభుత్వం సబ్సిడీపై సరఫరా చేస్తున్న యూరియా ధరలను, యూరియా స్టాక్ వివరాలను దుకాణం ఎదుట పట్టికలో ప్రదర్శించలేదని, ఈ విషయం గమనించిన అధికారులు దుకాణంలో ఎరువులు అమ్మిన రశీదు బుక్కుల ఆధారంగా యూరియా కొనుగోలు చేసిన కల్వలపల్లి గ్రామానికి చెందిన వంటేపాక సైదులు, కన్నెబోయిన శంకర్, బీరెల్లిగూడెం కు చెందిన దాసరి బిక్షంలు బస్తా యూరియా 266/ రూపాయల ఎంఆర్ పి ధరకు బదులుగా, 350/- రూపాయలకు కొనుగొలు చేసినట్లు గమనించడం జరిగిందని, అంతేకాక ఇదే విషయాన్ని సదరు షాపు నుండి యూరియాను కొన్న పైన పేర్కొన్న రైతులతో పాటు, మరికొంత మంది రైతులు వ్యవసాయ అధికారి దృష్టికి తీసుకురావడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత వ్యయ ప్రయాసల కోర్చి యూరియాను సరఫరా చేస్తుండటం, అంతేగాక, ప్రతిష్టాత్మకంగా తీసుకొని రైతులందరికీ యూరియాను అందించేందుకు చర్యలు తీసుకుంటుండగా, రైతులను మోసం చేసి అధిక ధరలకు యూరియాను విక్రయిస్తున్నందుకుగాను పై ముగ్గురిపై బి ఎన్ ఎస్ ఆక్ట్ (భారతీయ న్యాయ సంహిత), సెక్షన్ 318 (4) , నిత్యావసర వస్తువుల చట్టం సెక్షన్-7 మరియు ఎరువుల నియంత్రణ ఆర్డర్ చట్టం-1957, సెక్షన్ 19, తదితర చట్టాల కింద కేసులు నమోదు చేసినట్లు కలెక్టర్ వెల్లడించారు. యూరియాను అధిక ధరలకు విక్రయించడం, పక్కదారి పట్టించడం, అక్రమాలకు పాల్పడడం వంటి చర్యలకు ఎవరు పాల్పడినా సహించబోమని, అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకొంటామని, అవసరమైతే పి డి ఆక్ట్ నమోదు చేస్తామని హెచ్చరించారు.

## తహసీల్దార్ వినతి పత్రం అందజేత.....

**మోతె సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు భూక్యా శంకర్ నాయక్ గురువారం మోతె మండల కార్యాలయం లో తహసీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం శంకర్ నాయక్ మాట్లాడుతూ....మండలంలోని జూనియర్ కళాశాల లేక విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లి ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ జూనియర్ కాలేజ్ ఉంటే వెనుకబడిన వర్గాల విద్యార్థులకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ మండల శ్రేణులు ఉప్పుల రామచంద్రయ్య, నాగం వెంకటేశ్వర్లు, కొత్త ధర్మారెడ్డి, రామన పాల్గొన్నారు.







## పారిశుద్ధ్య పరిరక్షకులు....మీ ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టండి...!

(మొదటి పేజీ తరువాయి)

మిర్యాలగూడ సుందరంగా తీర్చిదిద్దటంలో పారిశుద్ధ్య కార్మికుల కృషి ఎంతో ముఖ్యమన్నారు. కానీ అకాల వరదలతో అంటువ్యాధులు ప్రబలుతున్న ప్రస్తుత సమయంలో వారు ఆరోగ్యాన్ని కూడా రక్షించుకోవాలని కోరారు. ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ మాట్లాడుతూ మిర్యాలగూడ అభివృద్ధిలో పారిశుద్ధ్య కార్మికుల పాత్ర ఎంతో ఉందన్నారు. వారికి ఏ సమస్య వచ్చినా పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. వైద్య శిబిరంలో నిరంతర పరీక్షలు చేయించుకుంటూ ఆరోగ్యంగా ఉండాలని కోరారు. అనంతరం వారికి డ్రెస్సులు, గ్లౌజులు తదితర రక్షణ కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. శ్రీనివాస్, డి వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## తుంగపహాడ్ వద్ద యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

### కంప చెట్లు అడ్డుగా పెట్టి రాస్తారోకో,స్తంభించిన ట్రాఫిక్






**మిర్యాలగూడరూరల్, సెప్టెంబర్04,(ప్రజా జ్యోతి)**

సకాలంలో యూరియా అందటం లేదంటూ ఆగ్రహించిన రైతులు గురువారం మిర్యాలగూడ మండలం తుంగపాడు వద్ద కోదాడ - జడ్చర్ల హైవేపై ఆందోళన చేపట్టారు. తుంగపాడు తో పాటు పలు తాండాల నుండి పెద్ద ఎత్తున చేరుకున్న రైతులు రోడ్లపై కంప చెట్లు అడ్డుగావేసి రోడ్డుపై బైఠాయించడంతో ఇరువైపులా పెద్ద ఎత్తున ట్రాఫిక్ స్తంభించిపోయింది. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా యూరియా కోసం ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఇప్పటికే రెండు పర్యాయాలు యూరియా చల్లాల్సి ఉండగా, ఒక్కసారి చలి ఎందుకు కూడా సరిపడా యూరియా అందటం లేదన్నారు. పాలకులు అధికారుల నిర్లక్ష్యంతో సరిపడా యూరియా అందజేయకపోవడంతో, ఇదే అదునుగా కొందరు యూరియాను బ్లాక్ మార్కెట్కు తరలించి అధిక ధరలకు విక్రయిస్తూ సొమ్ముచేసుకుంటున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆయకట్టు రైతన్నకి సరిపడా యూరియా అందజేసేందుకు చర్యలు తీసుకోవాలంటూ నినాదాలు చేశారు. విషయం తెలుసుకున్న రూరల్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ఆందోళన చేస్తున్న రైతులతో మాట్లాడి ఉద్రిక్తత సద్దుమణిచారు. ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## రన్నర్ ఆఫ్ గా మాంటెసోరి స్కూల్ వాలీబాల్ టీం

రాజాపేట సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి) అద్భుతమైన ఆటతీరు, పట్టుదల, క్రీడాస్ఫూర్తి ప్రదర్శిస్తూ రాజాపేట మాంటెసోరి స్కూల్ విద్యార్థులు మండల స్థాయి వాలీబాల్ పోటీల్లో రన్నరప్‌గా నిలిచి క్రీడాభిమానుల ప్రశంసలు అందుకున్నారు.ప్రతిష్టాత్మకమైన రాజపేట మండల క్రీడా అకాడమీ (గురుకులం) తో జరిగిన ఫైనల్ మ్యాచ్ ఉత్కంఠభరితంగా సాగి ప్రేక్షకులను కుర్చీల అంచున కూర్చోబెట్టింది. ఆటగాళ్లు ఆత్మవిశ్వాసం, జట్టు భావనతో పోరాడుతూ చివరి వరకూ గట్టి పోటీ ఇచ్చారు. మ్యాచ్ 20%-%25 స్కోరుతో ముగిసినప్పటికీ మాంటెసోరి విద్యార్థుల పోరాటపటిమ అందరినీ ఆకట్టుకుంది.పిల్లల అసమాన ప్రతిభకు ప్రేక్షకులు, తల్లిదండ్రులు, క్రీడాభిమానులు అభినందనలు తెలియజేశారు. ఒక పెద్ద క్రీడా అకాడమీతో సమానంగా పోటీ ఇవ్వడం తమ స్కూల్‌కు గర్వకారణమని యాజమాన్యం పేర్కొంది.



## విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ

రాజాపేట సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి) రాజాపేట మండలంలోని జాల గ్రామంలోని సెయింట్ జకారియాస్ హై స్కూల్ లో గురువారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు ఒక్కరోజు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి విద్యార్థులకు పాటలు బోధించారు. విద్యార్థుల భవిష్యత్తులో ఉపాధ్యాయుల పాత్ర ఏంటో తెలుసుకున్నామన్నారు. అనంతరం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు టీచర్స్ ని సన్మానించారు. పాఠశాల ఉపాధ్యాయులను విద్యార్థులను స్కూల్ కరస్పాండెంట్ బిషప్ జాన్ గొల్లపల్లి, డెక్టర్ తిమోజి జాన్ గొల్లపల్లి అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కోఆర్డినేటర్ మన్నె వినయ్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# మా జోలికి వస్తే వారు ఎంతటి వారైనా సరే సహించేది లేదు: రమావత్ లాలు నాయక్

**మల్లేపల్లి, సెప్టెంబర్ 4, (ప్రజా జ్యోతి)**



గిరిజన తెగల మధ్య చిచ్చు పెడుతున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకటరావుని మాజీ ఎంపి సోయం బాబురావుని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మల్లేపల్లి మండల అధ్యక్షులు రమావత్ లాలూ నాయక్ డిమాండ్ చేశారు.వారు మాట్లాడుతూ మా లంబాడి బిడ్డలు ప్రకృతిని నమ్ముకొని కష్టపడి పోడు వ్యవసాయం చేసుకుంటూ జీవించే గిరిజన తెగల మధ్య రిజర్వేషన్ చిచ్చులు పెట్టి వారి మధ్య తగాధాలు సృష్టించి రాజకీయ లబ్ధి పొందాలని స్వయంబాబు రావు, తెల్లం వెంకట్రావు అదే విధంగా కొంతమంది కలిసి వివిధ రకాల కుట్రలు చేస్తున్నారని లాలు నాయక్ అన్నారు. ఇటువంటి పార్టీ వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు, గారిని ఆదిలాబాద్ మాజీ ఎంపీ సోయం బాబూరావు గారిని తక్షణమే పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగింది.

# టంగుటూరులో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయులు రమాదేవి



ప్రధానోపాధ్యాయుని సన్మానిస్తున్న విద్యార్థులు

**ఆలేరు, సెప్టెంబర్04(ప్రజా జ్యోతి):**

ఆలేరు మండలం టంగుటూరు జడ్.పీ.హెచ్. పాఠశాలలో గురువారం ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రాంగణం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె.రమాదేవి, మాజీ రాష్ట్రపతి, తత్వవేత్త, ఉపాధ్యాయ దినోత్సవానికి ప్రేరణ అయిన డా. సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాల అర్పించి సత్కరించారు. అనంతరం ఉపాధ్యాయ వృత్తి మహాత్మ్యాన్ని విద్యార్థులకు వివరించారు. ఉపాధ్యాయుల మార్గదర్శకత్వమే సమాజ అభివృద్ధికి పునాది అని, ప్రతి విద్యార్థి బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవడం ద్వారానే ఉపాధ్యాయులకు నిజమైన గౌరవం చూపినట్టవుతుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఎం. రవికుమార్, బి. శ్రీనివాస్, డి. కుమారస్వామి, కె. వెంకటేష్, ఎం.డి. ఖాజా అలీ, ఎస్. జయశ్రీ, ఎం. లింగయ్య తదితరులు ప్రసంగించి ఉపాధ్యాయుల ప్రాధాన్యత, విద్య యొక్క విలువ, కృషి, క్రమశిక్షణ గురించి విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు కూడా ఉపాధ్యాయులపై తమ అనుభవాలను పంచుకుంటూ, వారికి కృతజ్ఞతలు తెలిపారు. కొంతమంది విద్యార్థులు ఉపాధ్యాయుల కృషిని ప్రతిబింబించే సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహించారు.

# లింగాల రాములు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

**- తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్**

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 4( ప్రజా జ్యోతి )**

మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లింగాల రాములు అకాల మరణంతొ మృతి చెందగా వారి పార్థివ



దేహానికి నకిరేకల్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గైదర్ రవీందర్ పాల్గొని మృతదేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు దహన సంస్కారాల నిమిత్తం 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, జేరిపోతుల భరత్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం మహాదానం

సూర్యాపేట టౌన్,సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి):అన్నదానం మహాదానమని గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు అన్నారు.జిల్లా కేంద్రంలోని కొత్త మార్కెట్ రోడ్ 17వ వార్డు అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ యూత్ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద అన్నదాన దాతలు అశోద పద్మ రవి,గుగులోతు మౌనిక వంశీ కూతురు ధనుశ్రీ పుట్టినరోజు సందర్భంగా అన్న ప్రసాద వితరణను గురువారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు కే.విజయ్ సింగ్,ఏ. రమేష్,డి.సైదులు,బి.శివ,ఆర్.ఉపేందర్ ,ఎం శ్రీకాంత్ ,ఏ లక్ష్మణ్ ,ఎల్ సతీష్, కే ప్రవీణ్ సింగ్, ఏ వేణు, కే చందన్ సింగ్, లక్కీ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు సరిపడా ఎరువులు అందించాలి:సిపిఎం జిల్లా నాయకుడు ఎంఏ ఇక్బాల్




**ఆలేరు, సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి)**

:రైతులకు సమయానికి సరిపడా ఎరువులు అందించకపోవడం పట్ల సిపిఎం నాయకులు మండిపడ్డారు. గురువారం ఆలేరు పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ( పి ఎ సి ఎస్ ) వద్ద యూరియా కోసం రైతులు క్యూలైన్లలో నిలబడి తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని సిపిఎం పట్టణ బృందం ప్రత్యక్షంగా పరిశీలించింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకుడు ఎంఏ ఇక్బాల్ మాట్లాడుతూ, వ్యవసాయ శాఖ అధికారులు రైతుల అవసరాలను పట్టించుకోవడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల ఆరుగాలం కష్టపడే రైతులు వ్యవసాయ కార్యాలయం ముందు ఉదయం నుంచి క్యూలైన్లలో గంటల తరబడి పడిగాపులు కావాల్సి వస్తోందని అన్నారు.
ఈ రోజు సహకార కేంద్రానికి 450 బస్తాల యూరియా వచ్చినప్పటికీ రైతులకు కేవలం 350 టోకెన్లు మాత్రమే ఇచ్చారని, అప్పటికీ క్యూలైన్లలో దాదాపు 200 మంది రైతులు ఉన్నారన్నారు. మొదట రైతులకు రెండు బస్తాలు ఇచ్చి, తరువాత క్యూలైన్లలో రైతుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో ఒక్క బస్తా మాత్రమే ఇస్తున్న పరిస్థితి నెలకొంది. రెండు, మూడు ఎకరాల్లో పంటలు వేసిన రైతులకు ఒకటి రెండు బస్తాలు సరిపోకపోవడం వల్ల మళ్లీ రేపు లైన్‌లో నిలబడాల్సి వస్తోంది అని ఇక్బాల్ గారు ఆవేదన వ్యక్తం చేశారు.
రైతులకు అవసరమైనంత ఎరువులు అందించకపోవడం వలన పంటల దిగుబడిపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. వెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని రైతుల అవసరాలకు తగ్గట్టుగా ఎరువుల సరఫరా చేసి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మొరిగాడి రమేష్, వడ్డేమాన్ బాలరాజు, రైతు సంఘం నాయకులు ఘనగాని మల్లేష్, మొరిగాడి అశోక్, సైదాపురం నరసింహులు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా బెజవాడ వెంకటేశ్వర్లు

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి):**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా గాజులరామారంలో గత నెలలో జరిగిన సీపీఐ రాష్ట్ర నాలుగోవ మహాసభలో తనను సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు సూర్యాపేట సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని ధర్మభిక్షం భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చిలుకూరు మండలం బేతవోలు గ్రామంలో అతి సామాన్య కుటుంబంలో జన్మించిన తాను తాళ్లూరి భద్రయ్య, దొడ్డ నరసయ్య, దొడ్డ నారాయణరావు, గన్నా చంద్రశేఖర్ స్ఫూర్తితో విద్యార్థి దశలోనే కమ్యూనిస్టు పార్టీ విధానాలకు ఆకర్షితులై ప్రజానాట్యమండలి, విద్యార్థి, యువజన రంగాలలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు బాధ్యతలు చేపట్టానని తెలిపారు.చురుకైన కార్యకర్తగా పనిచేసి 2001 నుండి 2012 వరకు చిలుకూరు మండల సిపిఐ పార్టీ కార్యదర్శిగా మూడుసార్లు పనిచేసి, జిల్లా కార్యవర్గ సభ్యులుగా, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ గా, 2025 జూన్ 8న సూర్యాపేటలో జరిగిన రాష్ట్ర మహాసభలో మూడవసారి సిపిఐ జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలిపారు.తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా అవకాశం దొరకడం అదృష్టంగా భావిస్తున్నట్లు వివరించారు. కేవలం కమ్యూనిస్టు పార్టీలో మాత్రమే సామాన్య అట్టడుగు వర్గాల వారు నీతి నిజాయితీ పట్టుదలతో ఉద్యమాల్లో పని చేస్తే తప్పనిసరిగా పై నాయకత్వం గుర్తించి నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తారని తన ఎన్నికే అందుకు నిదర్శనమని చెప్పారు.తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి కూనమనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ కు ధన్యవాదాలు తెలిపారు.ఈ బాధ్యతతో మరింత స్ఫూర్తిగా రైతు, కార్మిక, పేద ప్రజల పక్షాన వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలను జిల్లా నాయకత్వంతో సమిష్టిగా కృషి చేసి ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.



# నేరాల అదుపులో నిఘా నేత్రాల పాత్ర గొప్పది

## సీసీ కెమెరాలు ఏర్పాటుకు వ్యాపారులు 10 లక్షలు అందజేయడం అభినందనీయం

## - జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

## మిర్యాలగూడ లో సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ ను ప్రారంభించిన కలెక్టర్, ఎస్పీ లు





**మిర్యాలగూడ, సెప్టెంబర్ 04,( ప్రజాజ్యోతి ):**

నేరాల కట్టడిలో, నిర్ధారణలో సీసీ కెమెరాల పాత్ర కీలకమని జిల్లా



కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం మిర్యాలగూడ పట్టణంలోని రెండవ పట్టణ పోలీస్ స్టేషన్లో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్, సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ లతో కలిసి సీసీ కెమెరాల కంట్రోల్ రూమ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముగ్గురు సిబ్బంది చేసే పనిని ఒక్క కెమెరా పనిచేస్తుందని, నేరాల కట్టడిలో వాటి పాత్ర ఎంతో ముఖ్యమని అన్నారు. ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ పట్టణంలోని పలు ప్రధాన కేంద్రాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా సిబ్బంది నిరంతరం వాటి పర్యవేక్షిస్తూ ఉంటారని, ఎవరైనా అసాంఘిక కార్యక్రమాలకు, అక్రమాలకు, నేరాలకు పాల్పడితే వెంటనే పోలీస్ అధికారులు వెళ్లి చర్యలు తీసుకుంటారని అన్నారు. అనేక కేసుల దర్యాప్తులో, నేర నిర్ధారణలో సీసీ కెమెరాల పాత్ర తమ శాఖకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. ఎవరైనా అక్రమాలకు నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సీసీ కెమెరాల ఏర్పాటు కోసం పట్టణంలోని వ్యాపారులు 10 లక్షల రూపాయలు విరాళంగా చెక్కును జిల్లా కలెక్టర్ కు అందజేశారు. ఈ సందర్భంగా వ్యాపారుల సహకారానికి వారిని జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే బి ఎల్ ఆర్ లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి కె రాజశేఖర్ రాజు, సిఐలు నాగభూషణం, జే. సోమ నరసయ్య, పి ఎన్ డి ప్రసాద్, పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో బీజేపీ గెలుపు ఖాయం: వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు



**ఆలేరు, సెప్టెంబర్ 4(ప్రజా జ్యోతి)**

: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం ఖాయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. ప్రవాస్ యోజనలో భాగంగా పల్లె పల్లెకు బీజేపీ కార్యక్రమంలో భాగంగా గురువారం ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో నిర్వహించిన రచ్చబండ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా అమలు చేయలేకపోయిందని విమర్శించారు. రైతులకు, మహిళలకు, నిరుద్యోగ యువతకు అన్యాయం జరిగిందని తీవ్రంగా ఆవేదన వ్యక్తం చేశారు. టిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు వేరే వేరుగా ఉన్నా వాటి ఎజెండా మాత్రం ప్రజలను మోసం చేయడమే. రాష్ట్ర ప్రజలు ఈ సత్యాన్ని గుర్తించి ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసం ఉంచుతున్నారు. పేద మరియు మధ్య తరగతి ప్రజల అభివృద్ధి కోసం మోదీ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ విజయం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్, బీజేపీ జిల్లా కార్యదర్శి కామిటి కారి కృష్ణ, మండల కన్వీనర్ భోగ శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు అంకిరెడ్డి శ్రీనివాస్, శేషత్వం అమరేందర్, కిషన్ మోర్చా జిల్లా కార్యదర్శి జాలపు సురేందర్ రెడ్డి, కార్యదర్శులు బైరి మహేందర్, కట్ట అమరేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు వడ్డేపల్లి కిషన్, సాయినాథ్, గాజుల సారయ్య, గాజరాజుల శంకర్, కృష్ణమూర్తి, జూకంటి రవి, చింతకింది నాగరాజు, కొండి మధు, ఎలగందుల నాగరాజు, ఎలగందుల అనిల్, కళ్లెపు సాయిలు, వడ్డేపల్లి వెంకటేష్, జన్నీ మైపాల్, దూడల చంద్రమౌళి, అజయ్, క్రాంతి, ఉప్పలయ్య, జూకంటి అఖిల్, నవీన్, చారి, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

సూర్యాపేట టౌన్,సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి):సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది గురువులదేనని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ పెసర జనార్దన్ రెడ్డి అన్నారు.జిల్లా కేంద్రంలోని విద్యానగర్ లో జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని శ్రీ సాయి త్రివేణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాల వేసిన అనంతరం గురువారం కేక్ కట్ చేసి అధ్యాపకులను, ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేపల్లి రాధాకృష్ణ ఉపాధ్యాయుడి నుంచి మొదటి ఉపరాష్ట్రపతిగా, రెండో రాష్ట్రపతిగా, ఎన్నో పదవులు చేపట్టి అంచలంచెలుగా ఎదిగి దేశానికి ఎనలేని సేవలు అందించారని కొని ఆడారు.తల్లి జన్మనిస్తే,తండ్రి నడవడికను,ఉపాధ్యాయుడు క్రమశిక్షణను,జ్ఞానాన్ని కల్పిస్తాడని అన్నారు.విద్యార్థి, విద్యార్థునులు సమయాన్ని వృధా చేయకుండా లక్ష్యసాధన వైపు దృష్టి కేంద్రీకరించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి త్రివేణి డిగ్రీ కళాశాల డైరెక్టర్ అనిల్ కుమార్,ప్రిన్సిపాల్ తన్నీరు ఉపేందర్,అధ్యాపకులు శ్రీనివాస్ రెడ్డి,వెంకట్ రెడ్డి,గంజికుంట్ల గోపీనాథ్,ఉయ్యాల నరసయ్య,కె.వెంకట్,ఆవుల అంజయ్య, రమేష్, మల్లారెడ్డి, రవళి, అధ్యాపకేతర సిబ్బంది కోడి లింగయ్య, నాగరాజు, ప్రకాష్,విద్యార్థినులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి

**41 మందికి కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ**

నాంపల్లి, సెప్టెంబర్,04(ప్రజా జ్యోతి):పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం అండగా నిలుస్తుందని నాంపల్లి తహసీల్దార్ గూగులోతు దేవాసింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలంలో వివిధ గ్రామాలకు సంబంధించి 41 మంది వెనుకబడిన తరగతుల లబ్ధిదారులకు ఎమ్మార్వో చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడపడుచులకు వరమని అన్నారు. మహిళలు డబ్బులను వృధా చేయకుండా అవసరానికివినియోగించుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఏరెడ్ల రఘుపతి రెడ్డి,ఎంపీడీవో శర్మ, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గఫార్, నేతాల కొండల్, తాజా మాజీ సర్పంచులు మరియు సీనియర్ నాయకులు కోరె యాదయ్య, ఎ.హరీష్, సంఘం గణేష్, సతీష్, చత్రపతి, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలి

సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి):గణేష్ నిమజ్జనాన్ని ప్రశాంతంగా జరుపుకోవాలని 46 వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ దంతాల సాయి నవీన్ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్ లో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్న ప్రసాద వితరణ ను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు.గణపతి నవరాత్రుల ఉత్సవాల ను భక్తులు భక్తి శ్రద్ధలతో,ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దంతాల వీరయ్య,నాగుల వాసు,అన్నదానం దాతలు ఆరే అంజిరెడ్డి లత,గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఆరె భరత్,పిశిక విశాల్,పిశిక రఘు,మహేష్,బన్నీ, రేవంత్,సాయి, సాత్విక్, విగ్నేష్, సంజయ్, నవీన్, తెడ్డు భాస్కర్, జీడిమెట్ల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# పేదింటి ఆడపడుచులకు అండగా కళ్యాణ లక్ష్మి




**నాంపల్లి, సెప్టెంబర్,04(ప్రజా జ్యోతి):**

పేదింటి ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం అండగా నిలుస్తుందని నాంపల్లి తహసీల్దార్ గూగులోతు దేవాసింగ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండలంలో వివిధ గ్రామాలకు సంబంధించి 41 మంది వెనుకబడిన తరగతుల లబ్ధిదారులకు ఎమ్మార్వో చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కళ్యాణ లక్ష్మి పేదింటి ఆడపడుచులకు వరమని అన్నారు. మహిళలు డబ్బులను వృధా చేయకుండా అవసరానికివినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కత్తి రవీందర్ రెడ్డి, ఎంపీడీవో శర్మ, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గఫార్, నేతాల కొండల్, తాజా మాజీ సర్పంచులు మరియు సీనియర్ నాయకులు కోరె యాదయ్య, ఎ.హరీష్, సంఘం గణేష్, సతీష్, చత్రపతి, లబ్ధిదారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాదానం

**-కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చింతకాయల నాగరాజు**



**మునగాల సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండల కేంద్రంలోని హరిజనవాడలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద నవరాత్రుల సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల నాగరాజు, మాజీ సర్పంచ్ బీమపంగు అక్కమ్మ శంకర్, మైనార్టీ నాయకులు ఎండి రషీద్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భీమ పంగు ఉపేందర్ ,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## వినాయకుడి ఊరేగింపుల్లో డీజేలకు అనుమతి లేదు.

**మునగాల సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి):-**

వినాయకుడి నిమజ్జనోత్సవాల్లో భాగంగా ఊరేగింపు సమయంలో డీజేలకు అనుమతి లేదని మునగాల ఎస్సై ప్రవీణ్ కుమార్ గురువారం ఒక పత్రిక ప్రకటనలో స్పష్టం చేశారు. నిబంధనలను అతిక్రమించి డీజేలను ఏర్పాటు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. నిమజ్జన సమయంలో చెరువులు, వాగుల వద్దకు చిన్నపిల్లలను తీసుకుపోరాదని సూచించారు. అదేవిధంగా మునగాల మండల కేంద్రంలోని ఎన్ఎస్పి కెనాల్ వద్ద వినాయకుల నిమజ్జనాలకు అనుమతి లేదని ఈ విషయాన్ని మండల ప్రజలు గమనించాలని ఎస్సై సూచించారు. మండల ప్రజలు శాంతి భద్రతలను కాపాడుతూ సాంప్రదాయ బద్ధంగా ఉత్సవాలను నిర్వహించాలని ఎస్సై సూచించారు.



# గుండాల మండలంలోని వినాయకుడి మండపాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

## - అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల

**గుండాల సెప్టెంబర్ 04(ప్రజా జ్యోతి) :**

గుండాల మండలంలోని వెల్మజాల మాసాన్ పల్లి అనంతరం గుండాల మండల కేంద్రంలో గురువారం రోజున వినాయకుడి వద్ద ప్రత్యేక పూజలలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొని పూజలు నిర్వహించారుఅన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని వడ్డించారు అనంతరం మాసన్ పల్లి గ్రామంలో ఇటీవల కురిసిన వర్షాలకు చెరువులు నిండడంతో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు చిరే సారె





పసుపు కుంకుమలు సమర్పించు కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేకంగా పూజలు చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గ ప్రజలు భక్తులు భక్తిశ్రద్ధలతో భగవంతుని పూజించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వినాయక నిమజ్జన కార్యక్రమాలు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈరసరపు యాదగిరి గౌడ్,ద్యాప కృష్ణారెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలూరి రామ్ రెడ్డి, మాదరబోయిన ఐలయ్య, మురిగాడీ ఉపేందర్ గౌడ్, చిందం ప్రకాష్, పొడిచెట్టి వెంకన్న,కొడపర్తి భాస్కర్, సూదగాని రామచంద్రు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉండ్రాళ్ళయ్యా.... వెళ్లి రావయ్యా....

## అమీనాబాద్ లో వైభవంగా గణేష్ శోభాయాత్ర

**అనంతగిరి సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి:**

అనంతగిరి మండలం అమీనాబాద్ గ్రామంలోని బస్టాండ్ సెంటర్లో గణపతి నవరాత్రులను అత్యంత వైభవంగా నిర్వహించారు. గురువారం వినాయకుని ఊరేగింపు సందర్బంగా ప్రకృతికి హాని కలిగించే రంగులు చల్లుకోకుండా, ఆట పాటలతో చప్పుళ్ల నడుమ నృత్యాలు చేస్తూ ఘనంగా గణపయ్యకు వీడ్కోలు పలికారు. నవరాత్రులు అత్యంత వైభవంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించామని, ప్రతి ఏడాది కులమతాలకు అతీతంగా పండుగ నిర్వహిస్తామని అన్నారు గణనాథుడు విగ్రహాన్ని అందించిన గోళ్ళ నరేష్,నవ్య దంపతులకు కమిటీ సభ్యులు శాలువా కప్పి సన్మానం చేసి అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో కూడా మంచి కార్యక్రమాలను నిర్వహించాలని, హిందూ సాంప్రదాయ పద్ధతులను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరి వెంకటేశ్వర్లు, సాదే





కోటేశ్వరరావు, శ్రీను,యూత్ సభ్యులు పున్నవెల్లి తేజ,ప్రశాంత్, గణేష్ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు2

# కామ్రేడ్ మార్కండేయ ఆశయాలను సాధిద్దాం - సిపిఐ(ఎం.ఎల్)

## న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్.జనార్ధన్

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి)**

ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకులు కామ్రేడ్ పగడాల మార్కండేయ ఆశయ సాధన కోసం దృఢంగా పోరాడాల్సిన అవసరం ఉన్నదని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్ అన్నారు. గురువారం రోజున భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలో కామ్రేడ్ పగడాల మార్కండేయ 6వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి,మౌనం పాటించి ఘనంగా విప్లవ నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో జనార్ధన్ మాట్లాడుతూ, కామ్రేడ్ పగడాల మార్కండేయ నాటి ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వం ప్రజల విముక్తి కోసం ఇచ్చిన ప్రతి పిలుపులో పాల్గొన్నారని,శత్రు దాడులను, నిర్బంధాలను ఎదుర్కోవడానికి కొంత కాలం అజ్ఞాతవాసం గడిపారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్, ఏఐకే ఎంఎస్ జిల్లా అధ్యక్షులు కల్లెపు అడివయ్య, ఐఎఫ్ టియు జిల్లా అధ్యక్షులు పద్మశ్రీ సుదర్శన్,జిల్లా ఐఎఫ్ టియు నాయకులు పంజాల మురళి, పీ వై ఎల్ జిల్లా నాయకులు పగడాల శివ, పోతగాని నరసింహా,పగడాల లక్ష్మి, కోట రాజు, కోట సాయి, కోట చరణ్, కోట వాణి తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వాల వైఖరితో ఎరువుల కోసం రైతుల పాట్లు

## రైతుల కష్టాలు తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 04,( ప్రజాజ్యోతి ):**





రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు,మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆరోపించారు. గురువారం పట్టణంలోని మిర్యాల గూడ ప్రాథమిక సహకార సంఘం కేంద్రాన్ని సంద ర్శించి రైతుల పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఎంత యూరియా అవసరముంది.ఇప్పుడు వరకు వచ్చిన యూరియా ఎంత, ఇంకా ఎంత రావాల్సిందే అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు అవసరమైనయూరియాను తెప్పించడంలో,ముందుగా ప్రణాళిక వేసుకోకపోవడం, ఆ మేరకు యూరియాను తెప్పించుకోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నా రు. కేంద్ర ప్రభుత్వం బిజెపియేతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు యూరియా కేటాయింపు తగ్గించి రైతులకు తీరిన అన్యాయం చేసిందని విమర్శించారు.ఆయకట్టులో వరి పంట సాగు చేసుకుని నెలరోజులు దాటిందని ఇప్పటివరకు రెండుసార్లు యూరియా చల్లాల్సి ఉన్నప్పటికీ ఒకసారి కూడా చల్లలేదని పేర్కొన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, దాని ఫలితంగా దిగుబడులు తగ్గే అవకాశం ఉందన్నారు. యూరియా కోసం రైతులు పగలు రాత్రి అని తేడా లేకుండా సొసైటీల వద్ద అన్నం నీళ్లు మానేసి రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని, కొందరు అనారోగ్యాల పాలై స్పృహ తప్పి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు నాటు వేసే నాటి నుండి పంట అమ్ముకున్నంత వరకు పోరాటాలు చేయవలసిన అవసరం ఏర్పడిందన్నారు. రైతు ప్రభుత్వాలు అని చెప్పుకునే కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతులు కష్టాలు పడుతున్న పట్టించుకోకపోవడం విడ్డూరమన్నారు. తక్షణమే అవసరమైన యూరియాను తెప్పించి రైతులకు సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్, టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, రైతు సంఘం నాయకుడు నాగేశ్వర రావు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# వడ్డెరి కాలనీలో గణేష్ నవరాత్రి పూజలో పాల్గొన్న దేవనబోయిన భార్గవి ఐలయ్య



**గుండాల సెప్టెంబర్ 04(ప్రజా జ్యోతి) :**

గుండాల మండలంలోని వడ్డరి కాలనీలో గణేష్ నవరాత్రి పూజలు పాల్గొన్న దేవన బోయిన భార్గవి ఐలయ్య మండలంలోని పతి వినాయక మండపాల వద్ద పూజలు కార్యక్రమంలో పాల్గొంటూ భక్తులతో కలిసి భజనలు చేస్తూ స్వామివారి కృప మా గ్రామం ప్రజలపై ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతున్ని కోరుతున్నాను అని అన్నారు గ్రామంలో అన్నదాన కార్యక్రమాలు తన సొంత ఖర్చులతో భక్తి భావంతో నిర్వహించామని ఆయన అన్నారు అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొని అన్నప్రసాదాన్ని వడ్డించారు.ఈ కార్యక్రమంలో కాలనీ పల్లపు శీను పల్లపు దుర్గయ్య సంపంగి రామకృష్ణ బోదాస్ చందు బోదాసు రాజేష్ పల్లపు కృష్ణ పల్లపు అశోక్ యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# పండుగలు ఐక్యతకు ప్రతీకలు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి):**

పండుగలు పరస్పర సహకారానికి ఒక వేదికగా నిలుస్తూ ప్రజల్లో ఐక్యతను పెంపొందిస్తాయని 45వ వార్డు మాజీ కౌన్సిలర్ గండూరి పావని కృపాకర్ అన్నారు.గురువారం జిల్లా కేంద్రంలోని 45వ వార్డు విద్యానగర్ లోని వాసవి కాలనీలో గణపతి నవరాత్రి ఉత్సవాల 11వ వార్షికోత్సవం సందర్భంగా నెలకొల్పిన గణనాథుని విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు.గత తొమ్మిది రోజులుగా గణపతి నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో నల్లపాటి రమేష్,కందిమల్ల శంకర్,హరి ప్రసాద్,నవీన్,యాదగిరి,గోవిందరావు,మార్కండేయ,ప్రశాంత్,బుద్దే ష్,సత్యనారాయణ,వెంకన్న,రవి,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాతలు ఉపాధ్యాయులు

హాలియా,సెప్టెంబర్4(ప్రజా జ్యోతి) : తమ వృత్తినే పవిత్ర కార్యంగా భావించి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దుతూ సమాజ సేవకులుగా నవభారత నిర్మాతలుగా రూపొందించే స్థాయి ఉపాధ్యాయుడికే దక్కుతుందని టైం స్కూల్ డైరెక్టర్ మందా నరేందర్ రెడ్డి అన్నారు.గురువారం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశపు గొప్ప విద్యావేత్త, తత్వవేత్త మానవతావాది సర్వేపల్లి రాధాకృష్ణ అని కొనియాడారు. ప్రగతిశీల సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకం అని నేటి బాలలే రేపటి పౌరులు అన్నారు. ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి సత్కరించారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కత్తి కోటిరెడ్డి, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.




# గణేష్ నిమజ్జనాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

మునగాల సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి):- మునగాల మండల పరిధిలోని కోదండరామాపురం గ్రామం లోని.ఎస్సీ కాలనీ లో అంబేద్కర్ యువ స్టార్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణేష్ విగ్రహం వద్ద ప్రత్యేక



పూజా కార్యక్రమాలు చేసిన బుర్ర సుధారాణి పుల్లారెడ్డి దంపతులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ గణేష్ నవరాత్రుల ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకున్నారని ,అదేవిధంగా రేపు జరగబోయే నిమజ్జనా కార్యక్రమాలు ప్రశాంతంగా జరుపుకోవాలని గణేష్ నవరాత్రి ఉత్సవాలు దేశ సమగ్రతకు శాంతి చేహాలని ఇలాంటి పండుగలు మతసామరస్యానికి ప్రతికని రాజకీయాలకు కులమతాలకు అతీతంగా భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ పద్ధతిలో సనాతన ధర్మాన్ని పాటించాలని ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా. పోలీస్ శాఖ వారు సూచించిన విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి అని ఇప్పటికే వివిధ శాఖల అధికారులు తగిన విధంగా ఏర్పాట్లు పూర్తి చేశారని, ఆ గణనాథుడు దీవెనలతో ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో పాడి పంటలతో ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని అన్నారు .

# ఉషోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో గణపతి హెూమం, సహస్ర పుష్పఅర్చన

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి)**



పట్టణ కేంద్రంలోని ఉషోదయ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం రోజున గణపతి హెూమం, మహిళా భక్తులచే సహస్ర పుష్పఅర్చన అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం గణేష్ నిమజ్జనం శోభాయాత్ర భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గంజి బాలరాజు,అధ్యక్షుడు కటకం శ్యాంసుందర్, ప్రధాన కార్యదర్శి తంతరపల్లి వినోద్, సహాయ కార్యదర్శి జ్ఞానేశ్వర్, సాంస్కృతిక కార్యదర్శి శ్రావణ,సభ్యులు శ్రీకాంత్, సాయి కుమార్, జగదీష్, గిరి, కాలనీ వాసులు మరియు భక్తులు పాల్గొన్నారు.

## పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**భువనగిరి,సెప్టెంబర్ 4**



(ప్రజాజ్యోతి)భువనగిరి మండలం బస్వాపూర్,గ్రామానికి చెందిన రాసాల కొమురయ్య ఇటీవల అనారోగ్యానికి గురికావడం జరిగింది.వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని బోనగిరి శాసన సభ్యులు కుంభం, అనిల్ కుమార్ రెడ్డి ప్రభుత్వ సహాయ నిధి నుండి ఎల్ఓసి ద్వారా వారి వైద్యం కోసం రూ,3,50,000 మూడు లక్షల యాభై వేల రూపాయలను వారికి,అందించడం జరిగింది. పేద ప్రజలు అనారోగ్యానికి గురైనప్పుడు ఆర్థిక ఇబ్బందులు,ఉండకూడదని వారు కూడా మెరుగైన వైద్య సేవలు,పొందాలని ప్రైవేటు ఆసుపత్రిలో లాగా వైద్యం చేయించుకోవాలని ఎవరు కూడా ఇబ్బందులకు గురి కావద్దని వారికి మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వం లక్ష్యమని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో భువనగిరి బ్లాక్ కాంగ్రెస్, అధ్యక్షులు చిక్కుల వెంకటేశం, గ్రామ శాఖ అధ్యక్షులు మచ్చ పాండు,రాసాల నవీన్ రాసాల అలివేల పాల్గొన్నారు.

# నవరాత్రుల సందర్భంగా అన్నదాన కార్యక్రమం







మునగాల సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి):– మునగాల మండల కేంద్రంలోని రెడ్డి నగర్ లో ఏర్పాటు చేసిన గణేశుని వద్ద కమిటీ సభ్యులు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ అన్నదాన కార్యక్రమాన్ని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి ఎస్ఐ బి ప్రవీణ్ కుమార్ లు ప్రారంభించారు. కమిటీ సభ్యులు ఎస్సై మరియు సీఏలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల జానకి రెడ్డి ,శ్రీనివాసరెడ్డి, ఎలక ప్రతాపరెడ్డి, బొబ్బిలి శ్రీనివాసరెడ్డి , బొబ్బిలి అనంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## గని యూత్ ఆధ్వర్యంలో

మండల కేంద్రంలోని ముదిరాజ్ బజారులో గల గణనాథుని వద్ద గని యూత్ ఆధ్వర్యంలో 27వ వార్షికోత్సవ గణేష్ నవరాత్రి ఉత్సవాలను సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమానికి ఉత్తం పద్మావతి యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు పొగాటి వేలాద్రి హైమావతి దంపతులు 1, 06000 ఇచ్చి సుమారు 3000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మంత్రి కావాలని గణనాధునికి 108 కొబ్బరికాయలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తక్కెలపాటి సాయి, మైనార్టీ నాయకులు షేక్ పాషా ,ఎల్లయ్య, వేట శివాజీ ,గని యూత్ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## మధు మెమోరియల్ యూత్ ఆధ్వర్యంలో

మునగాల మండల కేంద్రంలోని మధు మెమోరియల్ యూత్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం కాసర్ల రాజశేఖర్ నవ్య దంపతుల శ్రీయాంష్ బర్త్ డే సందర్భంగా గణేష్ మండపం ఆవరణంలో మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుమారుడి జన్మదిన వేడుక సందర్భంగా గణేష్ మండపం వద్ద భారీ అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం పట్ల భక్తులు,గ్రామస్తులు, రాజశేఖర్ నవ్య దంపతులను అభినందించారు.

# యూరియా విషయం లో రైతులను తప్పుదోవ పట్టిస్తున్న బిఆర్ఎస్ నాయకులు - కాంగ్రెస్ నాయకుడు గుండు నరేందర్ గౌడ్

**మిర్యాలగూడరూరల్, సెప్టెంబర్ 04,(ప్రజాజ్యోతి)**



మండలంలో యూరియా కోసం రైతులు ఇబ్బందులు పడుతున్నారని బి ఆర్ఎస్ పార్టీ నాయకులు చేస్తున్న ఆరోపణలు సరైనవి కావని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గుండు నరేందర్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బి ఆర్ఎస్ అధినేత కెసిఆర్ కుటుంబంలో జరుగుతున్న సమస్యలను ప్రజలు మర్చిపోవాలని ఉద్దేశంతో యూరియా కొరత ఉందని రైతులను రోడ్లమీదకి పంపించి ధర్నాలు రాస్తారోకోలు చేయించడం బిఆర్ఎస్ పార్టీకి సరైంది కాదన్నారు. జిల్లా కు ఎనిమిది వందల మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగింది. అందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే బిఎల్ఆర్ సహకారంతో మిర్యాలగూడనియోజకవర్గానికి 320 మెట్రిక్ టన్నుల యూరియా ను తీసుకురావడం జరిగిందని తెలిపారు. అలాగే మండలంలోని సొసైటీల కు ప్రభుత్వ వెహికల్ తోపాటు ప్రైవేట్ వెహికల్ ఏర్పాటు చేసి రైతులకు సక్రమంగా యూరియా అందించాలని రైతులు ఇబ్బందులు పడొద్దు అన్న సంకల్పంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని అన్ని సొసైటీల కు యూరియానుపంపించడం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటల వలన పార్టీకి డ్యామేజ్ కాకుండా ఉండటం కోసం రైతులకు యూరియా అందటం లేదని సాకు చూపించి రైతులను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్, బిజెపి పార్టీ ల నాయకులకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు.

# 35 ఏళ్లుగా ఎల్ఐసి ఏజెంట్ గా సేవలు అందిస్తున్న సిలివేరు వీరేశం

**సంస్థాన్ నారాయణపురం,**

సెప్టెంబర్ 04, (ప్రజాజ్యోతి) : గత 35 సంవత్సరాలుగా పాలసీదారులకు సిలివేరు వీరేశం ఎల్ఐసి ఏజెంట్ గా సేవలందిస్తున్నాడని చౌటుప్పల్ బ్రాంచ్ ఎల్ఐసి మేనేజర్ సత్యనారాయణ అన్నారు. ఎల్ఐసి సంస్థ ఏర్పడి 69 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ ఒకటి నుంచి వారం రోజులపాటు బీమా వారోత్సవాలు



జరుగుతున్నాయి. ఈ సందర్భంగా సీనియర్ ఏజెంట్ గా పని చేస్తున్న సిలివేరు వీరేశం ను చౌటుప్పల్ బ్రాంచ్ కార్యాలయంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ గత 35 ఏళ్లుగా ఎల్ఐసి ఏజెంట్ గా కొనసాగుతూ రెండు వేల మంది పాలసీదారులకు సేవలు అందిస్తున్నాడని కొనియాడారు. ఎల్ఐసి సంస్థలో పనిచేస్తున్న సీనియర్ ఏజెంటు ను వారోత్సవాలలో సన్మానించడం గర్వంగా ఉందన్నారు. ఎల్ఐసి ఏజెంట్ల సేవల వల్లనే ఎల్ఐసి సంస్థ నిలబడిందన్నారు. మున్ముందు పాలసీదారులకు మరింత సేవల అందించాలని వీరేశం ను మేనేజర్ సత్యనారాయణ కోరారు.

# శ్రీ గాయత్రి కళాశాలలో ఘనంగా ప్రెసర్స్ డే వేడుకలు



**భువనగిరి,సెప్టెంబర్ 4**

(ప్రజాజ్యోతి)భువనగిరి,పట్టణంలోని శ్రీ గాయత్రి బాలికల జూనియర్ కళాశాలలకు చెందిన విద్యార్థినిలు గురువారం స్థానిక,వైయస్సార్ గార్డెన్లో ఘనంగా ప్రెషర్స్ డే వేడుకలను జరుపుకున్నారు ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ సింగన బోయిన మల్లేశం మాట్లాడారు విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుకోవడానికి ఇంటర్మీ డియట్ తొలి మెట్టన్నారు. నిర్దేశించుకున్న లక్ష్యసాధన కోసం,విద్యార్థులు కృషిచేసి విజయాలను సాధించాల న్నారు అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ విశేషంగా,ఆకట్టుకు న్నాయి. అనంతరం ఇంటర్మీ డియట్ ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు మెడల్స్ ను అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎం వెంకటేశ్వర్లు అధ్యాపకులు వేణు రెడ్డి శ్రీకాంత్,ఉపేందర్ రెడ్డి,రమేష్ నవీన్ సత్యనా రాయణ,స్టీఫెన్ పట్టాభి,స్వామి శ్రావణి విజేత పావని రామాం జనేయులు తదితరులు పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ లడ్డు 1,47,000లకు కైవసం

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి)**

మండలంలోని ధర్మారెడ్డి పల్లిలో గ్రామపంచాయతీ అండ్ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని నిమజ్జనం శోభాయాత్రలో భాగంగా నిర్వహించిన లడ్డు వేలంలో 1,47,000 కాసుల కనకయ్య గౌడ్ కైవాసం చేసుకున్నరు. అనంతరం నిమజ్జనం శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు సర్వీ కాటం రాజు గౌరవ అధ్యక్షులు మీన్ రాజు, హరి బాబు, ఉపాధ్యక్షుడు విజయ్, ప్రధాన కార్యదర్శి శివ, వంశీ, పరమేష్, రవీందర్, బాలకిషన్, పవన్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# అన్నదానం మహా పుణ్యకార్యం

## మదర్ తెరిసా యూత్ ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమం



**కోదాడ టౌన్,సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):**

గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా భక్తులకు కోదాడ పట్టణంలోని మదర్ తెరిసా యూత్ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి డెలిగేట్ కోదాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షుడు ఎడవల్లి బాల్ రెడ్డి, జిల్లా ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు కారింగుల అంజన్న గౌడ్ లు హాజరై వినాయకుడి వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ...భారత దేశ సంస్కృతిలో భాగంగా వినాయక చవితి సందర్భంగా వేలాదిమందికి గణేష్ మండపాల నిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తారన్నారు. పురాతన సంప్రదాయాలను గౌరవించడం మన బాధ్యతని గుర్తు చేశారు.అన్ని దానాల్లో కెల్లా అన్నదానం గొప్పదన్నారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రముఖ పండితులు, విష్ణుబొట్లహరిప్రసాద్ శర్మ యూత్ అధ్యక్షులు చలిగంటి ప్రసాద్ బాలేబోయిన శ్రీనివాస్ చలిగంటి మురళి కొలిపాక రాజేష్ బాడిష రమేష్ సత్తార్ తో పాటు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

# గణేష్ నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలి ..కామిశెట్టి వెంకటేశ్వర్లు

**కోదాడ టౌన్,సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):**



కోదాడ గణేష్ నవరాత్రి ఉత్సవాలు గణేష్ యూత్ కమిటీ సభ్యులు భక్తులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని అడ్వకేటు కామిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం మండల పరిధిలోని గణపవరం గ్రామంలో పొట్టి శ్రీరాములు సెంటర్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ మండపంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన లడ్డు పాటను కైవసం చేసుకున్నాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి ఉత్సవాలను గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకుంటున్నారని గణేష్ ఉత్సవ కమిటీని అభినందించారు. లడ్డు పాటను దక్కించుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. గణేష్ నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలకు తావు లేకుండా అందరూ ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎస్జిఎఫ్ క్రీడలు.. విజేతలకు శుభాకాంక్షలు

**మునగాల సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):-**

మునగాల మండలం కలుకోవ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు రోజులపాటు నిర్వహించిన మండల స్థాయి క్రీడా పోటీలు ముగిసినట్లు మండల విద్యాధికారి పిడతల వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ రెండు రోజులపాటు నిర్వహించిన క్రీడా పోటీలలో పాల్గొనీ విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు శు భాకాంక్షలు తెలిపారు. క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడమే కాకుండా పిల్లలలో న్యూరో మాస్క్యులర్ కోఆర్డినేషన్కు చాలా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ ముగింపు వేడుకలో స్థానిక ప్రధాన ఉపాధ్యాయులు తేజరాం ,ఉపాధ్యాయులు వీరబాబు, వెంకన్న, కిరణ్, సైదులు ,మాజీ ఎస్ జి ఎఫ్ ప్రధాన కార్యదర్శి అజామ్ బాబా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నవరాత్రుల సందర్భంగా అన్నదానం



హాలియా,సెప్టెంబర్4(ప్రజా జ్యోతి) : గణేష్ నవరాత్రుల సందర్భంగా హాలియా మున్సిపాలిటీలో పలు వార్డులలో అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.గురువారం సాయి ప్రతాప్ నగర్ కాలనీలో కొరివేని గూడెం మాజీ ఎంపిటిసి మేడ నరసింహారెడ్డి అరుణ దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ యం.రామ దుర్గా రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

# అందుబాటు ధరలో మెరుగైన వైద్య సేవలు అందించి మన్ననలు పొందాలి

## రమ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ప్రారంభించిన మండలి చైర్మన్ గుత్తా, ఎమ్మెల్యే బి ఎల్ ఆర్

**మిర్యాలగూడ, సెప్టెంబర్ 04,( ప్రజాజ్యోతి ):**

అందుబాటు ధరలో అధునాతన వైద్య సౌకర్యాలు అందజేసి, ప్రజల ఆదరాభిమానాలు మన్నన పొందాలన్నారు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి. గురువారం మిర్యాలగూడ పట్టణంలో ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ పి. రమాదేవి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రమా మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల వైద్యురాలుగా పేరొందిన రమాదేవి, ఇప్పటికే రాష్ట్రస్థాయిలో ఉత్తమ వైద్యురాలిగా ఇటీవల అవార్డు తీసుకోవడం అభినందనీయమన్నారు. ఆమె ఆధ్వర్యంలో గైనిక్ సమస్యలే కాకుండా, మరిన్ని వ్యాధులకు వైద్య సౌకర్యాలు అందించేందుకు మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటు చేయటం హర్షణీయమన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ వైద్యరంగంలో మిర్యాలగూడ ఎంతో అభివృద్ధి చెందుతుందని, గతంలో హైదరాబాద్ విజయవాడ లాంటి పట్టణాలకు వెళ్లే అవసరం లేకుండా అధునాతన వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తీసుకురావటం మంచి పరిణామం అన్నారు. నియోజకవర్గంలో గిరిజనులు, పేదవారు ఎక్కువగా ఉన్నారని అందుబాటు ధరలలో వైద్య సేవలు అందించి అందరి అభిమానాన్ని పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీలు కేతావత్ శంకర్ నాయక్, ఎం సి కోటిరెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, జూలకంటి రంగారెడ్డి, తిప్పన విజయసింహారెడ్డి, పగిడి రామలింగయ్య యాదవ్, దూదిమెట్ల బాలరాజు యాదవ్, ఆస్పత్రి ఎండి బట్టు వెంకటేశ్వర్లు, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.





# చాముండేశ్వరి యువజన సంఘం ఆధ్వర్యంలో క్రీడా పోటీలు



**ఆలేరు, సెప్టెంబర్ 04(ప్రజా జ్యోతి):**

గణేష నవరాత్రులను పురస్కరించుకొని ఆలేరు పట్టణంలోని శ్రీ చాముండేశ్వరి యువజన సంఘం ఆధ్వర్యంలో మహిళలు, యువకులు, పిల్లల కోసం వివిధ క్రీడా పోటీలు ఘనంగా నిర్వహించారు. విశ్రాంత పిడి పూల నాగయ్య ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. మ్యాజికల్ చైర్ సీనియర్స్ విభాగంలో మొదటి బహుమతి జనగాం రక్షిత, రెండవ బహుమతి గాండ్ల శిరిషకు,జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి పంతం సాత్విజ, రెండవ బహుమతి పంతం సాత్విక అందుకున్నారు. స్పూన్ గేమ్ సీనియర్స్ విభాగంలో మొదటి బహుమతి గాండ్ల తన్మయి, రెండవ బహుమతి పంతం రాధిక దక్కించుకోగా, జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి పంతం సాయి శివనాథ్, రెండవ బహుమతి సిల్వేరి హరిణి దక్కించుకున్నారు.వాటర్ బాటిల్ గేమ్ సీనియర్స్ విభాగంలో మొదటి బహుమతి గాండ్ల శిరీష, రెండవ బహుమతి తన్మయి, జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి మణికొండ ముఖేష్, రెండవ బహుమతి సిల్వేరి హరిణి,స్టోన్ గేమ్ సీనియర్స్ విభాగంలో మొదటి బహుమతి గాండ్ల రిషిక, రెండవ బహుమతి %-% గాండ్ల తన్మయి, జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి జనగాం సాయి చరణ్, రెండవ బహుమతి సిల్వేరి హరిణి,గన్ని బ్యాగ్ గేమ్ సీనియర్స్ విభాగంలో మొదటి బహుమతి గాండ్ల తన్మయి, రెండవ బహుమతి గాండ్ల శిరీష,జూనియర్స్ విభాగంలో మొదటి బహుమతి పంతం సాయి, శివనాథ్, రెండవ బహుమతి, గాండ్ల రిషిక, పురుషుల విభాగంలో మొదటి బహుమతి గాండ్ల వెంకట సాయి, రెండవ బహుమతి పంతం కృష్ణ అందుకున్నారు. ఈ కార్యక్రమంలో నిర్వకులు పంతం కృష్ణ, గాండ్ల రమేష్, సుతారి శ్రీపతి బాబు, పాల్గొన్నారు.

# సూర్యాపేటలో అర్జున్ చక్రవర్తి చిత్ర యూనిట్ సందడి

### నల్లగొండ జిల్లా కబడ్డీ క్రీడా కారుడి చరిత్రే అర్జున్ చక్రవర్తి చిత్రం

### అభిమానులను అభిప్రాయాలు అడిగి తెలుసుకున్న డైరెక్టర్ విక్రాంత్ రుద్ర





**సూర్యాపేట జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి):**

నల్లగొండ జిల్లాకు చెందిన కబడ్డీ క్రీడాకారుడు అర్జున్ చక్రవర్తి చరిత్రను ఆధారంగా చేసుకొని సూర్యాపేట జిల్లా మోతె మండలం ఉర్లుగొండగ్రామానికి చెందిన డైరెక్టర్ చామకూరి విక్రంత్ రుద్ర నిర్మించిన అర్జున్ చక్రవర్తి చిత్రం గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని తిరుమల మల్టీప్లెక్స్ లో ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా సినిమా ప్రదర్శన ముగిసిన అనంతరం చిత్ర డైరెక్టర్ చామకూరి విక్రాంత్ రుద్ర థియేటర్ కు వచ్చి అభిమానులతో తన అనుభవాలు పంచుకొని సినిమాపై అభిమానుల అభిప్రాయం అడిగి తెలుసుకున్నారు.తాను ఈ చిత్రం తీసేందుకు 9సంవత్సరాలు కష్టపడ్డానని ఎన్నో వ్యయ ప్రయాసాలకు ఓర్చి నేడు ఈ చిత్రం విడుదల చేయడం జరిగిందన్నారు.ఈ చిత్రం డైరెక్టర్గా తనకు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిందని ఇప్పటికే ఉమ్మడి రాష్ట్ర వ్యాప్తంగా 250 థియేటర్లలో ప్రదర్శించబడుతున్న చిత్రానికి ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన వస్తుందన్నారు.ఈ జిల్లాకు చెందిన వాడిగా మొదట మీ నుంచి సినిమా విశేషాలు తెలుసుకునేందుకు మీ మద్యకు వచ్చానని చెప్పారు.ఈ చిత్రంలో హీరోగా విజయరామరాజు,హీరోయిన్గా సిజారోజ్ లు నటించారని శ్రీనిగవ్వల లిరిక్స్ అందించినట్లు పేర్కొన్నారు.అనంతరం అభిమానులు మాట్లాడుతూ తమ జిల్లాకు చెందిన డైరెక్టర్ విక్రాంత్ రుద్ర 2015లో ఐటి ఉద్యోగం 15లక్షల ప్యాకేజీ వదిలేసుకొని ఇంత మంచి చిత్రం తీయడం ఆనందంగా ఉందన్నారు.సినిమా ఆధ్యాంతం ఎంతో ఆసక్తికరంగా కబడ్డీ క్రీడా నేపథ్యంలో సాగిన సినిమా ఏక్కడ ఎంత మాత్రం బోర్ కొట్టలేదన్నారు.ఈ సినిమా ఖచ్చితంగా ప్రేక్షకాదరణ పొందుతున్న దని ఓ కబడ్డీ క్రీడాకారున్ని ప్రపంచానికి పరిచయం చేసేందుకు చేసిన విక్రాంత్ రుద్ర చేసిన ప్రయత్నం అద్భుతమన్నారు.అనంతరం థియోటర్ వద్ద అభిమానులు టపాసులు పేల్చి కేక్ కట్ చేసి సినిమా విజయాన్ని పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ విక్రాంత్ రుద్ర తల్లిదండ్రులు చామకూరి ఉప్పయ్య సీతమ్మ,సోదరుడు నరేష్,జిల్లా గౌడ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కాంపాటి రాధాకృష్ణ,రిటైర్డ్ టీచర్ ఖమ్మంపాటి యాదగిరి,చిత్ర యూనిట్ తో పాటు పెద్ద ఎత్తున అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి




**వలిగొండ సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

వినాయక నిమజ్జనాలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహించుకోవాలని చౌటుప్పల్ డివిజనల్ పంచాయతీ అధికారి ప్రతాప్ నాయక్ అన్నారు. గురువారం మండలకేంద్రంలోని అక్కా చెల్లెళ్ళ చెరువు వద్ద ఏర్పాటుచేసిన వినాయక నిమజ్జన ఘాట్ ను అధికారులతో కలిసి ఏర్పాట్లను పరిశీలించి మాట్లాడుతూ వినాయక నిమజ్జనాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ కేదారీశ్వర్, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, బాబు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్ పై జిఎస్టి తొలగింపు నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):**



భారత ప్రభుత్వం అన్ని రకాల వ్యక్తిగత, జీవిత బీమా, ఆరోగ్య బీమా పాలసీలపై జిఎస్టిని పూర్తిగా తొలగించడం పట్ల ఆల్ ఇన్సూరెన్స్ ఏజెంట్ అసోసియేషన్ నాయకులు ఎస్ఎస్ శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు. జీఎస్టీ తొలగింపుతో పేద, మధ్యతరగతి ప్రజల తో పాటు అన్ని వర్గాల వారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం ఇన్సూరెన్స్ పై 18 శాతం వరకు జిఎస్టి ఉండడంతో ఎంతోమంది ఇన్సూరెన్స్ పాలసీలు కొనుగోలు చేసేందుకు అధిక మొత్తంలో డబ్బులు చెల్లించవలసి వచ్చేదని దీనితో చాలావరకు ఇన్సూరెన్స్ పాలసీలు కొనుగోలు చేసేందుకు ప్రజలు వెనకడుగు వేసేవారని ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యతో ప్రతి ఒక్కరు ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకునేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ, ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్, సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఆర్థిక మంత్రి, జీఎస్టీ మండలి సభ్యులు బట్టి విక్రమార్కకు కృతజ్ఞతలు తెలిపారు.

## లక్ష రుణమాఫీ చేసి చేనేతలను ఆదుకోవాలి

**భూదాన్ పోచంపల్లి, సెప్టెంబర్ 4 (ప్రజాజ్యోతి)**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి చేనేత కార్మికులకు లక్ష రూపాయలు రుణమాఫీ చేస్తామని ప్రకటించి ఇప్పటికీ అమలు చేయలేదని వెంటనే లక్ష రుణమాఫీ చేసి చేనేతలను ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు కోరారు. ఈ సందర్భంగా ఆయన పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే చేనేత కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కావున కాంగ్రెస్ ప్రభుత్వం చేనేతల మీద ప్రేమాచూపి చేనేతలకు తమ తమ అకౌంట్లులో డబ్బులు జమ చేస్తే కార్మికులకు ఉపశమనం కలుగుతుందని కాంగ్రెస్ పార్టీకి ఋణపడి ఉంటారని కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు అంకం పాండు ఉపాధ్యక్షులు భారత భూషణం ప్రధాన కార్యదర్శి బొమ్మ హరిశంకర్ సహాయ కార్యదర్శి బిట్ల గణేష్ కోశాధికారి రుద్ర సూర్య ప్రకాష్ , కటికం శ్యామ్ సుందర్, పొట్టబతిని వేణు, గుండు శివరాజ్, కూరపటి భాస్కర్, గుండు రాజేశ్వరి హేమలత పాల్గొన్నారు.



# సీనియర్ లారీ అసోసియేషన్ సభ్యుడు రేపాల ప్రసాదరావు మృతి బాధాకరం

### రేపాలా ప్రసాదరావు మృతదేహం వద్ద నివాళులు అర్పించిన లారీ అసోసియేషన్ నాయకులు

### ప్రసాదరావు మృతి లారీ అసోసియేషన్ కు తీరని లోటు

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):**

ది కోదాడ లారీ అసోసియేషన్ సీనియర్ సభ్యుడు గతంలో లారీ అసోసియేషన్ కు కోశాధికారిగా పనిచేసిన రేపాలా ప్రసాదరావు(78) మృతి బాధాకరమని పలువురు లారీ అసోసియేషన్ నాయకులు పేర్కొన్నారు. గురువారం కోదాడ పట్టణంలో వారి నివాసంలో అనారోగ్యం తో మరణించిన రేపాలా ప్రసాదరావు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన లారీ అసోసియేషన్ నాయకులు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో లారీ అసోసియేషన్ అధ్యక్షులు తూనం కృష్ణ, ప్రధాన కార్యదర్శి యలమందల నరసయ్య, పైడిమర్రి వెంకటనారాయణ, ఆవుల రామారావు, పెద్ది అంజయ్య, చంద్రమౌళి తదితర లారీ యజమానులు పాల్గొన్నారు.



# మై హోమ్ ఎస్టేట్ లో 45116 పలికిన లడ్డు వేలం

### మై హోమ్ ఐ స్టేట్ లో ఘనంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు

**కోదాడ టౌన్, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):**

పట్టణ పరిధిలోని మేళ్లచెరువు రోడ్డులో గల మై హోమ్ ఎస్టేట్ లో గణేష్ నవరాత్రి ఉత్సవాలు కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం లడ్డూ వేలం పాటని నిర్వహించగా వేలంపాటలో ఆ సంస్థ డైరెక్టర్ కౌశిక్ రావు 45116 రూపాయలకు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, ఎం వి ఐ జిలాని,రాజశేఖర్, నరేంద్ర, చెరుకు అశోక్, విష్ణు, ముత్యాలు, శ్రీనివాసరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



# ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

**నల్గొండ సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఉన్న ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్ని రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలిసి గురువారం తనిఖీ చేశారు. నిరంతరం నిర్వహించే తనిఖీలలో భాగంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల గోదామును రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అలాగే ఆయా పార్టీ ల ప్రతినిధులతో కలిసి తనిఖీ చేశారు. అక్కడ ఉన్న బందోబస్తు, భద్రత విషయాలను భద్రతా సిబ్బందితో అడిగి తెలుసుకున్నారు. ఎప్పటిలాగే ఈవీఎం గోదాంలో ఈవీఎంలను పరిశీలించిన అనంతరం రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో గోదాంకు సీల్ వేయించారు. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ నుండి అశోక్, టిఆర్ఎస్ నుండి పిచ్చయ్య, బీఎస్పీ నుండి యాదగిరి, బిజెపి నుండి లింగస్వామి, సి పీఎం నుండి నర్సిరెడ్డి, ఆమ్ ఆద్మీ



పార్టీ నుండి అన్సారి, టిడిపి నుండి మల్లికార్జున్ హాజరు కాగా, జిల్లా కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ విజయ్ కృష్ణమూర్తి, తదితరులు ఉన్నారు.

# ది న్యూ స్టాండర్డ్ స్కూల్ కరస్పాండెంట్‌చంద్రశేఖర రావు కు అరుదైన అవార్డు


## రిటైర్డ్ ఐఏఎస్ జయప్రకాష్ నారాయణ చేతులమీదుగా అవార్డు ప్రధానం



**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి**




నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ కి చెందిన ది న్యూ స్టాండర్డ్ స్కూల్ కరస్పాండెంట్ కోటిచంద్రశేఖర రావుకు ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో స్టేట్ లెవెల్ ఎక్సలెన్స్ అవార్డు కార్యక్రమాన్ని నిర్వహించారు,ఈ కార్యక్రమంలో గురు బ్రహ్మ స్టేట్ అవార్డు ను రిటైర్డ్ ఐఏఎస్ జయప్రకాష్ నారాయణ చేతుల మీదుగా అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కోటి చంద్రశేఖర రావు మాట్లాడుతూ నాగార్జునసాగర్ లో ది న్యూ స్టాండర్డ్ స్కూల్ పాఠశాల ద్వారా ఎందరో విద్యార్థులకు విద్యతో పాటు విద్యా ప్రావీణ్యము ఒక గొప్పతనాన్ని కూడా తెలియపరిచే విధంగా అనేక కార్యక్రమాలను అందిస్తూ ముందుకు వెళ్తున్నామని తమ సేవలకు గుర్తింపుగా ఇలాంటి అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన అన్నారు దీ న్యూ స్టాండర్డ్ స్కూల్ పాఠశాలలో పేద విద్యార్థులకు ఉచిత విద్య తో పాటు అనేక పోటీ పరీక్షలకు కూడా ఉచిత శిక్షణ అందిస్తున్నట్లుగా తెలిపారు తనకు అవార్డు వచ్చినందుకు చాలా సంతోషంగా ఉందని, అన్నారు,ఈ స్టేట్ అవార్డును రిటైర్డ్ ఐఏఎస్ జై ప్రకాష్ నారాయణ చేతుల మీదుగా అందుకోవడం సంతోషకరం ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు, చంద్రశేఖర రావు.తను సేవలకు తన సతీమని కూడా ఎంతో సహకారం అందిస్తుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు అందరికీ కూడా ఉపాధ్యాయ దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు.



# ప్రభుత్వాల వైఖరితో ఎరువుల కోసం రైతుల పాట్లు

## - నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య

**నార్కట్ పల్లి, సెప్టెంబర్ 4( ప్రజా జ్యోతి ):**

రాష్ట్రంలో యూరియా కొరతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలే కారణమని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. పట్టణంలోని ప్రాథమిక సహకార సంఘం కేంద్రాన్ని సందర్శించి రైతుల పడుతున్న కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఎంత యూరియా అవసరం ఉంది. ఇప్పటివరకు వచ్చిన యూరియా ఎంత అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన యూరియాను ముందుగా ప్రణాళిక వేసుకోకపోవడం, ఆ మేరకు యూరియాను తెప్పించుకోకపోవడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కేంద్ర ప్రభుత్వం బిజెపి ఏ ఇతర ప్రభుత్వాలు ఉన్న రాష్ట్రాలకు యూరియా




కేటాయింపు తగ్గించి రైతులకు తీరిన అన్యాయం చేసిందని విమర్శించారు. ఆయకట్టులో వరి పంట సాగు చేసుకుని నెలరోజులు దాటిందని ఇప్పటివరకు రెండుసార్లు యూరియా చల్లాల్సి ఉన్నప్పటికీ ఒక్కసారి కూడా చల్లడం లేదని పేర్కొన్నారు. యూరియా కొరత తీవ్రంగా ఉందని, దాని ఫలితంగా దిగుబడును తగ్గే అవకాశం ఉందన్నారు. యూరియా కోసం రైతన్నలు రాత్రి పగలు అని తేడా లేకుండా సొసైటీల వద్ద అన్నం నీళ్లు మానేసి రోజుల తరబడి పడిగాపులు కాస్తున్నారని, మరికొందరు అనారోగ్యం పాలవుతున్నారని, స్పృహ తప్పి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల నాటు వేసే నాటు నుండి పంట అమ్ముకునేంతవరకు పోరాటాలు చేయాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే అవసరమైన యూరియా అని తెప్పించకపోతే రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ వెల్లంల మాజీ సర్పంచ్ యానాల అశోక్ రెడ్డి, ఏనుగుల దొరి సర్పంచ్ మహేశ్వరం సతీష్, పాల్గొన్నారు.

# గ్యాస్ ఏజెన్సీ యజమానులతో సమావేశం


**భువనగిరి సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

గ్యాస్ ఏజెన్సీ యజమానులతోరెవిన్యూ అదనపు కలెక్టరు వీరా రెడ్డి,జిల్లా పౌరసరఫరాల అధికారి రోజా రాణి సమావేశము నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ గ్యాస్ ఏజెన్సీ యజమానులకు సూచనలు జారీ చేశారు.గ్యాస్ డెలివరీ బాయ్స్ గ్యాస్ డెలివరీ సమయంలో ప్రభుత్వ నిబంధనలకు లోబడి మాత్రమే ఛార్జీలు తీసుకోవాలని, అదనపు ఛార్జీలు వసూలు చేయకూడదని సూచించారు. గ్యాస్ సిలిండర్లను బుకింగ్ చేసుకున్న వినియోగదారులకు కాకుండా, ఇతరులకు డెలివరీ చేయకూడదని తెలిపినారు.రాబోవు పర్వదినాలలో గ్యాస్ సిలిండర్లు సరిపడు విధంగా ఉంచుకోవలసినదిగా సూచించారు. హోటల్లు మరియు ఇతర వ్యాపార కేంద్రాలలో కమర్షియల్ సిలిండర్లకు బదులు డొమెస్టిక్ సిలిండర్లు డెలివరీ చేయకూడదని సూచించారు. ఎవరైనా గ్యాస్ ఏజెన్సీ వారు ప్రభుత్వ నిబంధనలు ఉల్లంగించినయెడల చట్టపరమైన చర్యలు గైకొనబడునని తెలిపినారు.



## ఆలేరులో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ఆలేరు, సెప్టెంబరు04 (ప్రజా జ్యోతి):సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకొని గురువారం రోజు ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఆలేరు పట్టణంలో ఘనంగా నిర్వహించారు. వెంకటరమణ జూనియర్ కాలేజ్ ( వి ఆర్) లో విద్యార్థులు ఉపాధ్యాయుల సమక్షంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపాల్ నాళం అయ్యప్ప గారికి, ఉపాధ్యాయులు కమలాకర్ కుతావత్ కు, ఉపాధ్యాయ బృందానికి విద్యార్థులు గిఫ్ట్‌లు అందించి ఘనంగా సత్కరించారు. శ్రీ రామకృష్ణ విద్యాలయం ( ఎస్ ఆర్ కె వి ) లో ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. పాఠశాల ప్రధానాచార్యుడు బండిరాజుల శంకర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసేది




ఉపాధ్యాయులేనని, భారతీయ సంస్కృతిలో ఆచార్యుల పాత్ర అత్యంత ప్రాధాన్యత కలిగినదని చెప్పారు. విద్యార్థులు ఉపాధ్యాయుల మార్గదర్శనంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కడారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని, వేముల భవాని, వి. స్వాతి, ఎం. మౌనిక, ఆర్. పద్మలత, యెలగందుల మమత పాల్గొన్నారు.

## ఈనెల 5 న చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు..జిల్లా విద్యాశాఖ అధికారి బి. బిక్షపతి

**నల్గొండ సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈనెల 5 న ఉదయం 11 గంటలకు నల్గొండ జిల్లా కేంద్రంలోని చిన్న వెంకటరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి బి. బిక్షపతి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, రాష్ట్ర శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, జిల్లాలోని పార్లమెంట్ సభ్యులు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, అధికారులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు అందరూ పెద్ద ఎత్తున హాజరవుతున్నట్లు తెలిపారు.

# మంచినీటి క్యాన్ల పంపిణి



**వలిగొండ సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

మండలంలోని వెంకటాపురంకు చెందిన భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు కొత్త రామచంద్రం ఆయన తల్లిదండ్రుల జ్ఞాపకార్థం గుర్నాథ్ పల్లిలో గురువారం మంచినీటి క్యాన్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సిఎన్ రెడ్డి, బోళ్ల సుదర్శన్,చిట్టెడి అభితేజ్ రెడ్డి, లోడే లింగ స్వామీ,రాచకొండ కృష్ణ, మందుల నాగరాజు, ఏనుగు సురేష్, తోట అంజయ్య, బద్దుల కృష్ణయ్య, మోహన్ రాజ్, సాయి కృష్ణా రెడ్డి, పాల్గొన్నారు.

# ఘనంగా జర్నలిస్టు జూకంటి అనిల్ జన్మదిన వేడుకలు

**విద్యార్థుల సమక్షంలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న అనిల్ కుమార్**

ఆలేరు, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):యాదాద్రి భువనగిరి జిల్లా టిడబ్ల్యూజేఎఫ్-143 అధ్యక్షుడు జూకంటి అనిల్ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ఆలేరు మండలం టంగుటూరు గ్రామంలో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు ఆయనను అభినందించారు.అనంతరం ఆలేరు రహదారి బంగ్లాలో జర్నలిస్టులు, సంఘ నాయకులు కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కోడం రమాదేవి, నాయకులు ఎలగందుల వెంకటేశ్వర్లు, నీల రామన్న, భూపెల్లి కేశవులు, కళ్ళెపు శ్రావణ్, మారుజోడు స్వామి, జోగు ఎలెందర్, కల్లెపు రమేష్, ఎగ్గిడి అశోక్, ఎలగందుల రామరుషి, అశోక్, రాజు, యాదగిరి, శివ, రాములు, కొమురయ్య, సత్యరుషి, శ్రీను, శ్రీకాంత్, సతీష్, నర్సింహులు తదితరులతో పాటు జర్నలిస్టులు కుర్షీద్ పాషా, రవి, జాన్సన్, మహేందర్, మదు, సిద్దులు, స్వామి, నరేష్, సాయిరాం, ఉపేందర్ పాల్గొన్నారు.




# టీచర్స్ డే సెలెబ్రేషన్స్ వేడుకలలో విద్యార్థులకు ఇబ్బందులు

**టెంట్లు వేయకుండా విద్యార్థులను ఎండలకు కూకోబెట్టిన వైనం**

**ప్రిన్సిపాల్ ని వివరణ అడగగా బడ్జెట్ లేదు అనే సమాధానం**

**ఈ ఎండకు కళ్ళు తిరిగి విద్యార్థులు కింద పడితే పరిస్థితి ఏంటని తల్లిదండ్రులు ఆందోళన**





**కోదాడ టౌన్, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):**

కోదాడ సెప్టెంబర్ 04: స్థానిక మైనార్టీ పాఠశాలలో సెలబ్రేషన్ వేడుకల పేరుతో ఎలాంటి ఏర్పాట్లు చేయకుండా విద్యార్థులకి ఇబ్బంది కలిగిస్తున్న సంఘటన గురువారం పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే స్థానిక ముస్లిం మైనార్టీ పాఠశాలలో టీచర్స్ డే సెలబ్రేషన్ పేరుతో విద్యార్థినిలకు కనీస వసతులు ఏర్పాటు చేయకుండా గంటలు తరబడి ఎండలో కూర్చోబెట్టి ప్రోగ్రాం నిర్వహించిన పాఠశాల ప్రిన్సిపాల్. ప్రిన్సిపల్ ని వివరణ అడగ్గా మాకు ఈ ప్రోగ్రాంకి బడ్జెట్ లేదు అని సమాధానం చెప్పి దాట వేస్తున్నది. విద్యార్థినీలను ఎండలో కూర్చోబెట్టితే కళ్ళు తిరిగి కింద పడితే బాధ్యులు ఎవరని విద్యార్థినిల తల్లిదండ్రులు వాపోతున్నారు.

# నానో స్ప్రే యూరియా పై రైతులకు అవగాహన సదస్సు

**ప్రతి రైతు నానో స్ప్రే యూరియా వాడాలి**

**సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి**



**కోదాడ టౌన్,సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి):**

యూరియాకుప్రత్యామ్నాయంగా నానో స్ప్రే యూరియా వాడాలని స్ప్రే యూరియా వలన దిగుబడి ఎక్కువగా ఉంటదని సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి అన్నారు. గురువారం రైతు సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని తమ్మరలో నానో స్ప్రే యూరియా పై రైతులకు అవగాహన సదస్సు




ఏర్పాటు చేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సహాయ వ్యవసాయ సంచాలకులు ప్రశాంతి పాల్గొని మాట్లాడుతూ నానో యూరియా వాడడం వలన వాతావరణ, నీటి, నేల కాలుష్యం తగ్గుతుందని ఈ స్ప్రే ఆకుల మీద పడటం వలన వెంటనే దాని రిజల్ట్ తో పాటు పొలం వేపుగా ఎదిగిద్దని అన్నారు. యూరియా వేయడం వలన నేల కాలుష్యము అవుతుందని అలాగే యూరియా మొక్కకు మొక్కకు మధ్యలో పడటం వలన అది ఉపయోగం లేకుండా పోతుందని అన్నారు. ఈ స్ప్రే అన్ని వ్యవసాయ సహకార సంఘాలలో లభిస్తున్నాయని రైతులు ఈ స్ప్రేను వాడి వాతావరణ, నీటి, నేల కాలుష్యాన్ని నివారించడంలో భాగస్వాములు కావాలని అన్నారు. అనంతరం మగినం రాజు పొలంలో టెస్ట్ డ్రైవ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఏవో రజని, పిఏసిఎస్ చైర్మన్ ఓరుగంటి శ్రీనివాస రెడ్డి, ఏఈఓ నగేష్, మాజీ కౌన్సిలర్ సామినేని నరేష్, కనగాల శ్రీధర్, స్వామినేని వెంకటేశ్వర్లు, కనగాల కొండయ్య, మందరపు నాగేశ్వరరావు, కనగాల పుల్లయ్య, మాతంగి ప్రసాద్, బొల్లు రామకృష్ణ, గోపాల్, లోకేష్, సతీష్, నగేష్, తదితర రైతులు పాల్గొన్నారు.

# క్రీడలతో శారీరక దృఢత్వం:ఎంఈవో లావూరి వెంకన్న

**నిడమానూరు, సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి)**

:విద్యార్థి దశ నుంచే క్రీడల్లో పాల్గొనడం వల్ల శారీరక దృ ఢత్వం పెరుగుతుందని ఎంఈవో లావూరి వెంకన్న నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అండర్-14, 17 మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు. అదేవిధంగా క్రీడలు మానసిక ఉల్లాసం కలిగించడంతో పాటు దేహదారుఢ్యం పెంమపొందించేందుకు దోహదం చేస్తాయన్నారు. విద్యార్థులు క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆకాక్షించారు .వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన అండర్ 14,17 బాలబాలికలకు లయన్స్ క్లబ్ నిడమనూరు ఆధ్వర్యంలో కలిసి బహుమతులు ఎంఈఓ రావూరి వెంకన్న నాయక్ చేతుల మీదుగా అందజేసినట్లు తెలిపారు.లయన్స్ క్లబ్ కార్యదర్శి చిత్రం అశోక్, లయన్స్ క్లబ్ సభ్యులు పాంపాటి శ్రీనివాస్ , తదితరులు పాల్గొన్నారు.



# 21 రకాల మంగళహారతులతో గణనాధునికి ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు.



రాజాపేట, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి) రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నవరాత్రి ఉత్సవాల గణనాధునికి గురువారం 21 రకాల మంగళ హారతులతో ప్రత్యేక పూజలు చేసి ఆర్యవైశ్య మహిళలు తమ భక్తిని చాటుకున్నారు. నవరాత్రి ఉత్సవాల గణనాధునికి 9వ, రోజు గురువారం ఆర్యవైశ్య మహిళలు మొక్కుల చెల్లింపులో భాగంగా 21 రకాల పాటలు పాడారు. తమలపాకులు, వెండి, బంగారము, శంకు పువ్వులు, గురువింద, తామర, కామాక్షి ఖర్జూరం, ఎండు కొబ్బరి, లక్ష్మీ గవ్వలు, గరిక, వెండి పువ్వులు, కుబేర దీపాలు, గోమతి చక్రాలు,నవరత్నాలు, పసుపు కుంకుమ, , చిట్టి గాజులు, విభూతి, ఆకుపచ్చగాజులు, అద్దాలు, ముత్యాలు, వక్కలు మంగళ హారతులతో స్వస్తిక్ ఆకారంలో స్వామివారి ముందు ఏర్పాటుచేసి ఏకరూప చీరలు ధరించిన ఆర్యవైశ్య మహిళలు స్వామివారిని స్మరిస్తూ 21 రకాల పాటలు పాడారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రత్యేక పూజలు చేయగా ఉప్పల రమేష్ స్వప్న దంపతులు పూజల్లో పాల్గొన్న అనంతరం తీర్థ ప్రసాద వితరణ ఆశీర్వచనం జరిగింది.

# బీసీ గురుకుల పాఠశాలలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)**


రేపటి సమాజాన్ని ఒక క్రమ పద్ధతిలో ఉంచగలిగిన శక్తి ఉపాధ్యాయుడికి మాత్రమే ఉందని,బీసీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రవికుమార్ అన్నారు,గురువారం నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు,ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు,ఈ సందర్భంగా విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమము నిర్వహించారు.అనంతరం పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు రవికుమార్ మాట్లాడుతూ రేపటి సమాజాన్ని ఒక క్రమ పద్ధతిలో ఉంచగలిగిన శక్తి ఉపాధ్యాయుడికి మాత్రమే ఉంటుందన్నారు ప్రతి విద్యార్థి రేపటి తరానికి ప్రతినిధి అనే సత్యాన్ని ఉపాధ్యాయులు మరువకూడదని పేర్కొన్నారు,విద్యార్థుల సర్వ ముఖాభివృద్ధికి చక్కని మార్గం వేసే బాధ్యత ఉపాధ్యాయునిదే అని ఆయన విద్యార్థులకు వివరించారు,ఉపాధ్యాయ దినోత్సవ సందర్భంగా ఉపాధ్యాయులు ప్రధాన ఉపాధ్యాయులను,శాలువాలతో ఘనంగా సాలువతో సన్మానించారు, ఈ కార్యక్రమంలో ఏటీపీలు సంతోష్ సరిత, ఉపాధ్యాయిని ,ఉపాధ్యాయులు, అధ్యాపకులు, పాల్గొన్నారు.



# భూ భారతి సమస్యలు వెంటనే పరిష్కరించాలి:జిల్లా కలెక్టర్ హనుమంతరావు

**భువనగిరి సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి ప్రతినిధి)**

భూ భారతి రెవెన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు.గురువారం యాదగిరిగుట్ట మండలం లోని తహసీల్దార్ కార్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు.భూభారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన పరిష్కరించాలన్నారు భూభారతి, రెవిన్యూ సదస్సు లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను సాధ్యమై నంత త్వరగా పరిష్కరించి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహసీల్దార్ లాగిన్ లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి పాత రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలని ఆదేశించారు. తహసీల్దార్ కార్యాలయానికి అర్జీదారుని తో కలెక్టర్ మాట్లాడి ఏ సమస్యల మీద వచ్చారో అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్ని కోరారు.అనంతరం



యాదగిరిగుట్ట మండలంలోని మైలార్ గూడెం లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్... గ్రామంలో మొత్తం ఎన్ని ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని అవి ఏఏ దశలో ఉన్నాయో సంబంధిత అధికారులను తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు . ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం లో ఉన్న ఇండ్లకు డబ్బులు తొందరగా గానే మీ అకౌంట్ లలో పడుతున్నాయా అని చెప్పారు. దసరా పండుగ వరకు లబ్దిదారులు ఇందిరమ్మ ఇల్లు గృహ ప్రవేశం చేసుకునేలా ఇంటి పనులు చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ ను బద్నాం చేయాలనే కాంగ్రెస్ కుట్ర



**రామన్నపేట సెప్టెంబర్ 3 ప్రజా జ్యోతి**

తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిని బద్నాం చేయాలనే కాంగ్రెస్ కుట్రలు పన్నుతుందని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆరోపించారు. బుధవారం నాడు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రామన్నపేట మండల కేంద్రంలోని సుభాష్ చౌరస్తాలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొని అంబేద్కర్ చౌరస్తాలోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ప్రభుత్వానికి జ్ఞానోదయం కలిగించాలని అంబేద్కర్ విగ్రహానికి వారు వినతి పత్రం అందజేశారు.అనంతరం సుభాష్ సెంటర్ లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి ప్రయత్నించగా పోలీసులు అరెస్టు చేసి వారిని పోలీసు స్టేషన్ కి తరలించారు.తదనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందు నిలిపిన కేసీఆర్ గారిపై కుట్రలను యావత్ రాష్ట్రం జీర్ణించు కోలేకపోతున్నదని తెలిపారు.తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ పై సిబిఐ ఎంక్వైరీ వేయడం సిగ్గు చేటని ప్రభుత్వాన్ని విమర్శించారు. కాంగ్రెస్ వేసిన కాళేశ్వరం కమిషన్ అంతా ట్రాష్ అని అన్నారు. %శ్రీ %నాణ్యమైన విద్యుత్ ఇవ్వకుండా,పంట పెట్టుబడి సాయం అందించకుండా, సకాలంలో ఎరువులు అందించకుండా రైతులను ముప్పుతిప్పలు పెడుతున్నది కాంగ్రెస్ సర్కార్ కాదా అని దుయ్యబట్టారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పోష బోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు బొక్క మాధవరెడ్డి, మందడి సాగర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బద్దుల ఉమా రమేష్, మెట్టు శ్రీనివాసరెడ్డి,ఎస్.కె చాంద్, దోమల సతీష్, వేమవరం సుధీర్ బాబు,సాల్వేర్ అశోక్,ఎండి ఆమీర్, కోళ్ల స్వామి, బందెల యాదయ్య, కన్నెబోయిన బలరాం,జాడ సంతోష్,బత్తుల వెంకన్న, జంగిలి నరసింహ, మల్లేశం,రాము,అల్లయ్య,నరేందర్, శివప్రసాద్, సుధాకర్ రెడ్డి ముక్కామల నరేందర్ , లక్ష్మణ్, శ్రీధర్,అమరేందర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక కార్యక్రమాలు ఐక్యతతో నిర్వహించుకోవాలి

రామన్నపేట సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి

గ్రామ ప్రజలు ఒక కుటుంబం లాగా ఐక్యతతో గణపతి నవరాత్రి ఉత్సవాలతో పాటు ఇతర ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించుకోవడం ప్రశంసనీయమని వెల్లంకి గ్రామ తాజా మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి అన్నారు.గ్రామంలోని 6వ వార్డ్ లో తంగళ్ళ గడ్డ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణేష్ నవరాత్రి ఉత్సవాలలో వారు పాల్గొని విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఉట్లు కొట్టే కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రశాంతంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు ముగించుకొని నిమజ్జనాన్ని జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తంగళ్ళ గడ్డ యూత్ సభ్యులు మరియు పున్న వెంకటేశం, పిట్ట మహేందర్ రెడ్డి, ఎడ్ల నరేందర్ రెడ్డి ,ఈడెం శ్రీనివాస్, పాశం సతీష్ రెడ్డి, మరియ మహిళలు పాల్గొన్నారు.



## ఇంటిగ్రేటెడ్ పాఠశాల స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

నిడమనూరు, సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి):తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు కోసం స్థలాన్ని మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి, సాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి నిడమనూరు మండలం ఊట్కూరు గ్రామంలోని 358,361 సర్వే నెంబర్ కలిగిన స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ అమిత్ నారాయణ, నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం ,నిడమనూరు తహసీల్దార్ జంగాల కృష్ణయ్య , డిఈ శైలజ , ఎంపీడీవో భోనగిరి రమేష్ , మాజీ సర్పంచులు నర్సింగ్ కృష్ణయ్య గౌడ్ ,విజయ్ కుమార్ గౌడ్ , పీసీసీ డెలిగేట్ సభ్యులు ముంగి శివ మారయ్య ,పోలే రవి, రూపని కృష్ణయ్య, సర్వేయర్ విజయ్,పంచాయతీ సెక్రెటరీ మాధవి ప్రియ, బొల్లెపల్లి జానయ్య, శిరీషాల యాదగిరి, నర్సింగ్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు,



# ఘనంగా వినాయక చవితి ఉత్సవాలు



**గరిడేపల్లి,సెప్టెంబర్ 04,(ప్రజా జ్యోతి):**

సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం పరెడ్డిగూడెం గ్రామంలో ఫ్రెండ్స్ యూత్ కమిటీ ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.బాల్ రెడ్డి సావిత్రమ్మ,లక్కమల్ల రాముల,సైదమ్మ - ఉపేందర్, అనంతు శ్రీను మంగ,ఎల్లయ్య, నాగలక్ష్మి వెంకటేశ్వర్లు,రమాదేవి దంపతులు పీటల మీద కూర్చొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అంగరంగ వైభవంగా విఘ్నేశ్వరుని ఊరేగింపు కార్యక్రమంలో నిర్వహించి నిమజ్జనం చేశారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ కమిట పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ గురువులు వీరే






**రాజాపేట, సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా రాజపేట మండలం నుండి అధికంగా మొదటిసారి ఎంపికయ్యారు. జిల్లా విద్యాధికారి కందుల సత్యనారాయణ విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం. రాజపేట మండలం నుండి నలుగురు ఎంపికై ఐదవ తేదీ శుక్రవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తో పాటు పలువురు ప్రముఖల చేతుల మీదుగా ఘనంగా సత్కారం పొందనున్నారు. ఉత్తమ ఎంఈఓ గా చందా రమేష్, ఉత్తమ ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులుగా చల్లూరు ఉన్నత పాఠశాలకు చెందిన కీసరి రమేష్ గౌడ్, ఫిజికల్ సైన్స్ ఉత్తమ ఉపాధ్యాయులుగా పాముకుంట ఉన్నత పాఠశాలకు చెందిన పున్న సత్యానంద్, రఘునాథపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. సత్తిరెడ్డి లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా నియమితులయ్యారు.

## ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య

చింతలపాలెం, మేళ్లచెరువు సెప్టెంబర్ 4 (ప్రజా జ్యోతి) : ప్రభుత్వ పాఠశాలలో ఒత్తిడి లేని నాణ్యమైన విద్యను అందిస్తున్నామని రేవూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కె ఫాతిమా అన్నారు. మేళ్లచెరువు మండలం రేవూరు జడ్పీహెచ్ఎస్ లో గురువారం ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులను సత్కరించారు. పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులందరికీ బెల్టులు, ఐడీ కార్డులు అందజేశారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్కె ఫాతిమా మాట్లాడుతూ ప్రస్తుత విద్యా సంవత్సరంలో ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూనిఫారంతో పాటు బెల్టులు, ఐడీ కార్డులు, డైరీలు, వాటర్ బాటిల్స్‌ను కూడా అందజేస్తున్నామని, పౌష్టిక మధ్యాహ్న భోజనం, ప్రశాంత వాతావరణం, ఒత్తిడి లేని నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. గ్రామంలోని విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరాలని కోరుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరసింహారావు, ఎన్ శ్రీరంగరాజు, ఎస్ వి రామలింగేశ్వరరావు, శ్రీనివాసరావు, తబిత, రవి, నాగవాసిని తదితరులు పాల్గొన్నారు.



# ఖఅక్రమ మట్టి తవ్వకాలను ఆపాలి :సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను



నిడమామనూరు, సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి):నిడమనూరు మండలంలోని మారుతివారి గూడెం గ్రామంలో సర్వేనెంబర్ 840లో సుమారు 30 ఎకరాల ప్రభుత్వ ఏనే భూమి ఆక్రమణలకు గురవుతుందన్నారు.ఇదేచ్చగా అక్రమ మట్టితో కాలు జరుగుతున్నాయని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కొండేటి శ్రీను,సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేశ్ లు పేర్కొన్నారు. గురువారం పార్టీ సభ్యులతో బృందంగా కలిసి వెళ్లి తవ్వకాలను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ స్థానిక అధికార పార్టీ నాయకులు ఎదేచ్ఛగా ప్రభుత్వ భూములలో మట్టి తవ్వకాలు జరిపి, అనధికారికంగా, మట్టి అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారని వారు ఆరోపించారు. అక్రమంగా మట్టి తరలించకపోతున్న రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని, ముడుపుల మత్తులో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని వారన్నారు. ఇష్టారాజ్యంగా అక్రమంగా మట్టి తరలించుకుపోతున్న మైనింగ్ అధికారులు, రెవెన్యూ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ భూములను, ప్రజాధనాన్ని దుర్వినియోగం కాకుండా కాపాడాలని, భూ ఆక్రమణలను అడ్డుకొని, అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపిన వారిపైచర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లిసిపిఎం మండల కమిటీ సభ్యులు మల్లికంటి చంద్రశేఖర్, తోటపల్లి బాల నారాయణ లంకలపల్లి పరిపూర్ణాచారి, రామ్ మల్లయ్య, సలికంటి పెద్దలు, కొండల్ తదితరులు పాల్గొన్నారు.

# మీలాంటి నిబద్ధత గల అధికారి ఉండటం మిర్యాలగూడ అదృష్టం

## సబ్ కలెక్టర్ ను ప్రశంసించిన కలెక్టర్, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు






**మిర్యాలగూడ, సెప్టెంబర్ 04,(ప్రజాజ్యోతి):**

నిజాయితీ,నిబద్ధత, వృత్తి ధర్మం పట్ల అంకితభావం కలిగిన అధికారి గా సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ ఉండటం మిర్యాలగూడ ప్రజల అదృష్టం అని ప్రశంసల జల్లు కురిపించారు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ లు. గురువారం మిర్యాలగూడ మండలంలోని అవంతిపురం గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశం సందర్భంగా వారు మాట్లాడుతూ. సబ్ కలెక్టర్ గా నారాయణ అమిత్ బాధ్యతలు స్వీకరించి ఏడాది గడిచిందని, ఈ తక్కువ కాలంలోనే ఎన్నో భూ సమస్యలు పరిష్కరించడం, అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవడం లో ఎంతో చిత్తశుద్ధి కనపరిచారన్నారు. గత పదిఏళ్లుగా యాదాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులో నిర్వాసితులకు ఉద్యోగ కల్పన జరగకపోగా, నిర్వాసితులకు సుమారు 500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో సబ్ కలెక్టర్ చురుకైన పాత్ర పోషించారన్నారు. సామాన్యులకు ఇసుక అందుబాటులో లేకపోవడం, ఇసుక బ్లాక్ మార్కెట్ కు తరలిపోవడం కట్టడి చేసేందుకు సాండ్ బజార్ ఏర్పాటు చేయడం సబ్ కలెక్టర్ పనితీరుకు నిదర్శనం అన్నారు. ఐఏఎస్ గా మొదటి ఉద్యోగంలోనే అద్భుతమైన ప్రతిభతో తక్కువ కాలంలోనే జిల్లా ఇంచార్జ్ అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించారని, ఉమ్మడి జిల్లాలోనే వీధి కుక్కలు కోతుల నియంత్రణ కోసం ఏబీసీ సెంటర్ ఏర్పాటు చేసేందుకు స్థానిక ప్రజా ప్రతినిధులను సమన్వయం చేసుకుంటూ, భూ సేకరణ చేసి, నిధుల కేటాయింపు శంకుస్థాపన పనులు వేగవంతంగా పూర్తి చేసి విధుల పట్ల తన అంకిత భావాన్ని ప్రదర్శించాడు అన్నారు. ఒక దశలో జిల్లా లోని కలెక్టర్ సబ్ కలెక్టర్ ను తన సోదరుడిగా అభివర్ణించారు. జిల్లాలో నాలుగు సబ్ డివిజన్లలో మెరుగైన పనితీరు ఉన్న అధికారిగా అమిత్ నారాయణ కు ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. మిర్యాలగూడ పై ఆయన పనితీరుతో ప్రత్యేక ముద్ర వేశారన్నారు. ఇలాంటి అధికారికి సహాయ సహకారాలు అందజేసి మిర్యాలగూడ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, జిల్లా పశు వైద్య అధికారి జి రమేష్, ఏడీలు వెంకటరెడ్డి,శంకర్రావు, తహసిల్దార్ సురేష్ కుమార్,ఎంపీడీవో శేషగిరి శర్మ, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం వేడుకలు

## విద్యార్థుల భవిష్యత్తును ఉత్తమంగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయునికే సాధ్యం

## ప్రిన్సిపల్ శివకుమార్

**నాగార్జునసాగర్ సెప్టెంబర్ 4 ప్రజా జ్యోతి**

విద్యార్థిని విద్యలో ఉన్నత శిఖరాలకు చేరుకునేందుకు ఉపాధ్యాయుని కృషి ఎంతైనా అవసరం,ఉంది అని స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ పాఠశాల ప్రిన్సిపల్ శివకుమార్ అన్నారు గురువారం ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొనినాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ స్కూల్ ఆఫ్ ఆక్స్ఫర్డ్ లో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు,ముందుగా సర్వేపల్లి రాధాకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,అనంతరం గురువులందరినీ విద్యార్థులు సాలువాతో సన్మానించారు,ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమార్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దే అరుదైన గౌరవం గురువులకే దక్కుతుందని అన్నారు,ఉపాధ్యాయ వృత్తిలో ఉండి విద్యార్థుల మధ్యనే అధిక సమయం గడిపిన మహోన్నత వ్యక్తి సర్వేపల్లి రాధాకృష్ణ అని ఎదుటి వారికి బోధించడం వల్ల తన విజ్ఞానం కూడా అభివృద్ధి చెందుతున్న దని నమ్మిన వ్యక్తి అని ఆయన ను కొనియాడారు, విద్యార్థులకు,విద్యాబుద్ధులు వారి ఎదుగుదలకు తోడ్పడతాయి,ప్రయోజకులమై ఉన్నత స్థానాలు అధిరోహించడమే అసలైన గురుదక్షిణ అని అన్నారు.కరస్పాండెంట్ నకులరావు మాట్లాడుతూ పిల్లల భవితవ్యాన్ని తీర్చిదిద్దడంలో తల్లిదండ్రుల తర్వాత స్థానం గురువుదేనని,దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే పురుడుపోసుకుంటుందని, ఉపాధ్యాయులు సైతం సర్వేపల్లి ని ఆదర్శంగా తీసుకొని విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అన్నారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు సమస్యలు ఉన్నట్లయితే రాష్ట్ర స్థాయిలో టోల్ ఫ్రీ నెంబర్ 18005995991

**నల్గొండ సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే రాష్ట్ర స్థాయిలో వచ్చే సోమవారం నుండి యాక్టివేషన్ లోకి రానున్న టోల్ ఫ్రీ నెంబర్ 18005995991 నంబర్ కు ఫోన్ చేసి తెలియజేయాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ రాజ్ కుమార్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన జారీ చేస్తూ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు వారి ఇంటికి సంబంధించిన బిల్లుల పరిస్థితి, ఇతర వివరాలను తెలుసుకునేందుకు ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన యాప్ ను డౌన్లోడ్ చేసుకొని వారి స్టేటస్ ను పరిశీలించుకోవచ్చున్నారు. ఫోటో క్యాప్చర్ విషయంలో పంచాయతీ కార్యదర్శులు ఇబ్బందులు సృష్టిస్తే దశలవారీగా నిర్మాణం పూర్తయిన లబ్ధిదారులు వారే వారి ఇళ్ల నిర్మాణ ఫోటోలను క్యాప్చర్ చేసి అప్లోడ్ చేయవచ్చని, ఇందుకుగాను వారి మొబైల్ నెంబర్ కు ఓటిపి వస్తుందని, ఆ ఓటీపీ నంబర్ తెలియజేస్తే ఫోటో క్యాప్టర్ కు వీలు కల్పించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆధార్ తప్పులకు సంబంధించి ఎంపీడీవోను సంప్రదించాలన్నారు .ఒకవేళ పూర్తిగా ఆధార్ నంబరే మార్చవలసి వస్తే జిల్లా కలెక్టర్ అనుమతితో మార్చేందుకు అవకాశం ఉందని ఆయన వెల్లడించారు.

## ఉపాధ్యాయ దినోత్సవ ఘనంగావేడుకలు




**మునుగోడు, సెప్టెంబర్, 04,( ప్రజా జ్యోతి)**

మునుగోడు మండలం కేంద్రంలోని, లయన్స్ క్లబ్ ఆఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు కు జెడ్పిహెచ్ఎస్ మరియు ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో కీలకమైన పాత్ర ఉంటుందంటూలయన్స్ క్లబ్ సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు గౌరవనీయ అతిథులు ప్రెసిడెంట్ లయన్ మిర్యాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అపారమైనది అని చెప్పుకొచ్చారుక్లబ్ సెక్రటరీ లయన్ పాలకూరి నరసింహ గౌడ్ నిజమైన జాతీయ నిర్మాణం తరగతి గదుల నుంచే మొదలవుతుంది అని పేర్కొన్నారు. కార్యక్రమంలో గౌరవనీయ ఉపాధ్యాయులను శాలువాలతో, జ్ఞాపికలతో సన్మానించారు. విద్యార్థులు తమ ఉపాధ్యాయుల పట్ల గౌరవాన్ని, కృతజ్ఞతను సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా వ్యక్తపరిచారు.

## మానవతా ధృక్పథం చాటుకున్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు బత్తుల ఉషయ్య

నార్కట్ పల్లి, సెప్టెంబర్ 4( ప్రజా జ్యోతి ): మండలంలోని బ్రాహ్మణ వెల్లంల గ్రామానికి చెందిన వికలాంగుడు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేవి రెడ్డి ప్రతాప్ రెడ్డి గారికి 40 వేల రూపాయలు విలువచేసే విద్యుత్ బ్యాటరీ ట్రై సైకిల్ ను అందజేసిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య తన సొంత డబ్బులతో వెచ్చించి ఆయనకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి కరుణాకర్ రెడ్డి,నల్లబోతు సత్తయ్య, చిరుమర్తి ధర్మయ్య, గుత్తా నర్సి రెడ్డి, పల్లె నరేందర్ రెడ్డి, సోమనబోయిన మల్లయ్య, మోదుగు శేఖర్ రెడ్డి, కల్లూరి నర్సింహా,బొడిగె స్వామి,కొంపల్లి సైదులు, చిరుమర్తి అశోక్, సోమనబోయిన వెంకన్న, సోమనబోయిన లింగయ్య,మంద లింగయ్య,బిజ్జాల బాలరాజు, బింగి సాయిరాం తదితరులు పాల్గొన్నారు.



## నల్గొండ జిల్లాలో శిశు మరణాల సంఖ్య, సిజేరియన్ల సంఖ్య తగ్గించాలి.. జిల్లా కలెక్టర్ ఇల్లా త్రిపాఠి



**నల్గొండ సెప్టెంబర్ 04(ప్రజాజ్యోతి ప్రతినిధి):**



నల్గొండ జిల్లాలో శిశు మరణాల తో పాటు,సిజేరియన్ల సంఖ్యను తగ్గించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె ఉదయాదిత్య భవన్లో వైద్య ఆరోగ్యశాఖ అధికారులతో శిశు మరణాలపై నిర్వహించిన సమీక్ష సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య ఆరోగ్య కేంద్రాల స్థాయిలో గర్భిణీ స్త్రీలకు ఏఎన్ సి సరైన సమయంలో పరిశీలించి అవసరమైతే వెంటనే గైనకాలజిస్ట్ కు రెఫర్ చేసినట్లయితే శిశు రణాలు తగ్గి పోతాయని చెప్పారు. ముఖ్యంగా ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాలలో నిర్వహించే 3 ఏఎన్ సీలను కచ్చితంగా పిహెచ్ సి స్థాయిలోనే చూడాలని, అప్పుడే పుట్టబోయే శిశువు పూర్తి వివరాలు తెలిసిపోతాయని, అత్యవసరమయ్యే సమయంలో గైనకాలజిస్ట్ కు రెఫర్ చేస్తారని, అప్పుడు ఎలాంటి ఇబ్బంది ఉండదని చెప్పారు. ప్రత్యేకించి తక్కువ బరువుతో పిల్లలు పుట్టకుండా ఉండేందుకు పిహెచ్ సి డాక్టర్ చూడాలన్నారు. ప్రసవం తర్వాత శిశువుకు పాలు పట్టడం, సంవత్సరం వరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, ప్రత్యేకంగా అంగన్వాడి, ఆశా కార్యకర్తలు గ్రామాలలో ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని చెప్పారు. దీంతో పాటు గ్రామాలలో కుటుంబ నియంత్రణపై కూడా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. ప్రైవేటు, ప్రభుత్వ ఆసుపత్రులలో సిజేరియన్ లను తప్పనిసరిగా తగ్గించాల్సిందిగా ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిసిహెచ్ఎస్ డాక్టర్ మాతృనాయక్, జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ వందన, డాక్టర్ అరుణకుమారి, జిల్లా సంక్షేమ అధికారిని కృష్ణవేణి, తదితరులు ఈ సమీక్ష సమావేశానికి హాజరయ్యారు.

## చింతపల్లి మండలంలోని వైభవంగా వినాయక శోభయాత్ర .. భారీగా పాల్గొన్న భక్తులు



**చింతపల్లి సెప్టెంబర్ 04 (ప్రజాజ్యోతి)**

చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో వినాయక నిమజ్జనోత్సవాలు వైభవంగా నిర్వహించారు. మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమలతో పాటు భజన కార్యక్రమాలు నిర్వహించారు. మరోపక్క లడ్డు వేలం కొలహాలంగా సాగింది..... వేలంలో లడ్డు పాట దక్కించుకున్న వారిని డప్పు చప్పులతో అంగరంగ వైభవంగా లడ్డును అప్పచెప్పారు. శుక్రవారం తీర్మలాపురం గ్రామంలో వినాయక శోభయాత్ర వైభవంగా నిర్వహించారు. చిన్న పెద్ద అనే తేడాలేకుండా ఈ శోభయాత్రలో తదితరులు పాల్గొన్నారు.

## మోటర్లు దొంగతనం చేసిన కేసును చేదించిన మఠంపల్లి పోలీసులు

మఠంపల్లి సెప్టెంబర్ 04 (ప్రజా జ్యోతి): మఠంపల్లి మండలం యాతవాకిళ్ళ గ్రామంలో ఆగస్టు 30న తేదీన పులి రాంబాబు అనే వ్యవసాయ మోటారు మెకానిక్ తన షాపు ముందు పెట్టుకున్న మోటర్లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినారు అని పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేయగా ఎస్ఐ పి. బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినారు.విచారణలో భాగంగా నమ్మదగిన సమాచారం మేరకు బొత్తల పాలెం గ్రామంలో సంతోష్ నగర్ మిర్యాలగూడ కు చెందిన మెరుగు జగదీష్ ముదిరాజ్ మరియు ఈదులగూడెం మిర్యాలగూడకు చెందిన గొర్రెల సాయి శ్రీరామ్ అనే వ్యక్తులు ఒక కారు వేసుకొని తిరుగుతూ ఉండగా నమ్మదగిన సమాచారం మేరకు బొత్తలపాలెం గ్రామంలో వారిని ఎస్సై వారి సిబ్బందితో కలిసి పట్టుబడి చేయగా వారి దగ్గర అనుమానంగా కొన్ని మోటారు వస్తువులు కనిపించినాయి వారిని మఠంపల్లి పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి విచారించగా యాతవాకిళ్ళ గ్రామంలో మరియు కల్మలచెరువు గ్రామంలో మోటార్లు దొంగతనము చేసినట్లుగా ఒప్పుకున్నారు. వారి వద్ద నుంచి ఆరు మోటార్లు రెండు డంబెళ్ళు ఒక కారు స్వాధీనం చేసుకుని వారిని రిమాండ్ కు తరలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మఠంపల్లి ఎస్సై పి.బాబు, ఎ ఎస్ఐ శంకర్ నాయక్, సిబ్బంది శ్రీనివాస్ నాయక్, కృష్ణ, శ్రీనివాస్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



## శివ గణేష్ యూత్ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**మునుగోడు, సెప్టెంబర్,04, (ప్రజా జ్యోతి)**

మునుగోడు మండల కేంద్రంలోని జక్కల వారి గూడెంలో శివ గణేష్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది విఘ్నేశ్వరుడికి నవరాత్రులు ముగించుకొని సందర్భంగా అన్నదాన కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది అనంతరం కమిటీ సభ్యులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారుఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జక్కల శ్రీను మాజీ వార్డ్ నెంబర్ దోటి రమేష్ రావుల శ్రీను గౌడ్ దోటి మహేష్ కొమ్ము సైదులు జక్కల అశోక్ జక్కల స్వామి జక్కల మల్లేష్ శివ గణేష్ యూత్ కమిటీ సభ్యులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

